01ATP27F_01ATP27F.qxd 27-07-2025 PM 11:16 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

సోమవారం 28 జూలై 2025 పేజీలు : 04

ఎస్ఆర్ఐటి కళాశాల నుంచి విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన అడుగులు

- ఎస్ఆర్ఐటి కళాశాలలో ఘనంగా 3వ గ్రాడ్యుయేషన్ డే
- ముఖ్య అతిథులుగా హాజరైన జెఎన్టియుఏ ప్రొఫెసర్లు కె.హేమచంద్రారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి

గ్రాడ్యుయేషన్ కార్యక్రమంలో ప్రొఫెసర్లు

గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న విద్యార్థులు

బుక్కరాయసముద్రం, జూలై 27 ప్రభాతవార్త

నియోజకవర్గ పరిధిలోని బుక్కరాయ సముద్రం మండల పరిధిలో ఉన్న ఎస్ఆర్ఐటి ఇంజినీరింగ్ కళాశాలలో ఆదివారం 3వ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ గ్రాడ్యుయేషన్‌డే కార్యక్రమానికి జెఎన్టియు మెకానికల్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్, రాష్ట్రమాజీ ఉన్నత విద్యా మండలి అధ్యక్షులు కె.హేమచంద్రారెడ్డి, మెకానికల్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్ డాక్టర్ వి.వేణుగోపాల్‌రెడ్డి, కళాశాల కరస్పాండెంట్ ఆలూరు సాంబశివారెడ్డిలు హాజరయ్యారు. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన 620 మంది విద్యార్థులకు ప్రొఫెషనల్ సర్టిఫికెట్లు అందజేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న జెఎన్టియుఏ ప్రొఫెసర్ కె.హేమచంద్రారెడ్డి

ఉన్నతి లక్ష్యాలవైపు నడిపిస్తున్న ఎస్ఆర్ఐటి : ప్రొ.హేమచంద్రారెడ్డి

2008లో స్థాపితమైన ఎస్ఆర్ ఐటి కళాశాల నాణ్యమైన విద్యను లక్ష్యంగా పెట్టుకుని నిరంతరం అభివృద్ధి చెందుతోంది. కళాశాల అటానమస్ హోదాను సాధించడం కళాశాల విజయానికి మరో పెద్ద మెట్టు అని ప్రొ.హేమచంద్రారెడ్డి అన్నారు. విద్య నాణ్యత ప్రమాణాలతో అందిస్తూ జిల్లాలో ప్రథమ ఇంజినీరింగ్ కళాశాలగా ఎస్ఆర్ఐటి నిలిచిందన్నారు. ఈ గ్రాడ్యుయేషన్ వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కళాశాలో విద్యను పూర్తి చేసి క్యాంపస్ రిక్రూట్ మెంట్లలో ఉద్యోగాలు పొందిన విద్యార్థుల ముఖాలలో ఆనందం కనిపిస్తోందన్నారు. మంచి నాణ్యతా పరమైన విద్యను అందిస్తున్న కళాశాల యాజమాన్యాన్ని, అధ్యాపకులను హృదయ పూర్వకంగా భినందిస్తున్నాం, ఇలాగే మంచి నాణ్యమైన విద్యను కొనసాగించాలని ఆశిస్తున్నామన్నారు.

అనంతరం కళాశాల కరస్పాండెంట్ ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ.. విద్యను అందించి విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపడం అనేది భగవంతుడు ఇచ్చిన గొప్పవరం అని ఎస్ఆర్ఐటి కళాశాలకు అటానమస్ హోదా వచ్చిన తర్వాత ఇది 3వ బ్యాచ్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకుని బయటికి వెళ్తోందన్నారు. ఈ సారి గ్రాడు య్యేషన్ పూర్తి చేసిన 620 మందిలో 430 మంది విద్యార్థులు ప్రముఖ ఎంఎన్‌సి కంపెనీలలో ఉద్యోగాలు పొందారని తెలిపారు. టిసిఎస్ కంపెనీలో 165 మందికి 4 నుంచి 9 లక్షల వరకు వార్షిక ప్యాకేజీతో ఉద్యోగాలు లభించాయన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు నాణ్యమైన విద్యను అందించిన కళాశాల అధ్యాపకులను అభినందిస్తున్నట్లు తెలిపారు. జెఎన్టియుఏలో ఇంజినీరింగ్ పూర్తి చేసిన తన భార్య జొన్నలగడ్డ పద్మావతి, తాను 8 సంవత్సరాలు లెక్చరర్‌గా పని చేశానని, గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన విద్యను అందించాలన్న సంకల్పంతో 2008లో ఎస్ఆర్ఐటి కళాశాలను ప్రారంభించామని తెలిపారు. కళాశాల అభివృద్ధికి, తాను చదివిన కళాశాల ప్రొఫెసర్ల మద్దతు, అలాగే ఎస్ఆర్ఐటి కళాశాల అధ్యాపకులందరూ కలిసి కట్టుగా పని చేసిన ఫలితంగా ఈ రోజు కళాశాల ఈ స్థాయికి చేరుకుందని చెప్పారు. గ్రామీణప్రాంతాల్లో రైతు కుటుంబాలకు నిరుపేద కుటుంబాలకు నాణ్యమైన విద్యను అందిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపపడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. పేద వారి జీవితాలు మారాలంటే విద్య ఒక్కటే మార్గమనిన పేర్కొంటూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి స్ఫూర్తితో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ వారి కుటుంబాల్లోల వెలుగులు నింపడం గర్వకారణమన్నారు. అనంతరం జెఎన్టియు ప్రొఫెసర్ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ..పిల్లలకు మంచి విద్యను అందిస్తూ విద్యా రంగంలోనూ, ఉద్యోగాల కల్పనలో జిల్లాలో ప్రథమ స్థానంలో నిలుస్తున్న ఎస్ఆర్ఐటి కళాశాల యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.బాలకృష్ణ, వైస్ చైర్మన్ డా.రంజిత్‌రెడ్డి, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

రైతు బాగుంటేనే...రాష్ట్రం బాగుంటుంది

- కులాలకు అతీతంగా పదవులు
- మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో ఎంపి, ఎమ్మెల్యే

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

మాట్లాడుతున్న ఎంపి అంబికా లక్ష్మీనారాయణ

గుంతకల్లు, జూలై 27 ప్రభాతవార్త

రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ అన్నారు. ఆదివారం మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం స్థానిక మార్కెట్ యార్డ్ ఆవరణంలో అట్టహాసంగా జరిగింది.

ఈ కార్యక్రమానికి ఎంపి, ఎమ్మెల్యే, టిడిపి జిల్లా అధ్యక్షులు ముఖ్య అతిథి లుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ గత పాలకుల విధ్వంసకర పాలన నుండి సుపరిపాలన వైపు కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. యువత భవిష్యత్తుకు భరోసా కల్పిస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. రైతన్నల బాగుకోసం 3,800 కోట్లు వెచ్చించి హంద్రీనీవా కాలువను వెడల్పు చేశామన్నారు. తద్వారా చివరి ఆయకట్టు వరకు నీళ్లు అందించడం జరిగిందని పేర్కొన్నారు. ఆగస్టు మొదటి వారంలో అన్నదాత సుఖీభవ కింద రైతుల ఖాతాలో డబ్బులు జమచేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో కులాలకు అతీతంగా పదవులు దక్కుతాయన్నారు. సుగాలి లక్ష్మీదేవికి మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్ పదవి రావడమే ఇందుకు నిదర్శనమన్నారు. అన్ని కులాలను సమానంగా ప్రోత్సహిస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. రాగులపాడు లిఫ్ట్ ఇరిగేషన్ నుండి నియోజకవర్గంలోని 12 చెరువులకు నీరంది స్తామని ఎమ్మెల్యే పునరుద్ఘాటించారు. గుడ్ మార్నింగ్ గుంతకల్లు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 37 వార్డుల్లో గుర్తించిన సమస్యల పరిష్కారం కోసం 68 కోట్లు అవసరమవుతాయన్నారు. నిధులు మంజూరుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని కులాలకు పదవులు వచ్చేలా చూస్తామన్నారు. అలాగే మార్కెట్ యార్డ్‌లో ఏసి గోడౌన్ల ఏర్పాటుకు కూడా కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడుయాదవ్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రీకాల్ చంద్రబాబు పేరుతో తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఉద్యోగులకు నెలనెలా జీతాలు ఇవ్వలేని స్థితి నుండి రాష్ట్రాన్ని చంద్రబాబు అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారన్నారు. అంతకుముందు మార్కెట్ యార్డ్ కార్యదర్శి బాలాజీరావు మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్‌గా సుగాలి లక్ష్మీదేవి, వైస్ చైర్మన్‌గా కురుబ రాణాప్రతాప్‌లతో పాటు మరో 12 మంది డైరెక్టర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. అంతకుముందు బీరప్ప సర్కిల్‌లోని కురుబల ఆరాధ్య దైవం కనకదాసు విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయనను అభిమానులు, నాయకులు గజమాలతో సత్కరించారు. అక్కడి నుండి పెద్దఎత్తున ర్యాలీగా బయలుదేరి మార్కెట్ యార్డ్‌కు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్, ఎమ్మెల్యే సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి, నాయకులు బండారు ఆనంద్, మండల అధ్యక్షులు రామన్నచౌదరి, డాక్టర్ సెల్ అధ్యక్షురాలు పత్తి హిమబిందు, బిజెపి నాయకులు హరిహరనాథ్, కొలిమి రామాంజనేయులు, జనసేన నియోజకవర్గం సమన్వయకర్త వాసగిరి మణికంఠ, టిడిపి నాయకులు ఆమ్లెట్ మస్తాన్‌యాదవ్, తలారి మస్తానప్ప, ఫజులు, మస్తాన్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం చేయిస్తున్న మార్కెట్ యార్డ్ కార్యదర్శి బాలాజీరావు

వికే పార్వతమ్మ మరణం పార్టీకి తీరని లోటు

- సేవలు మరువలేనివి..ఆశయాలను కొనసాగిస్తాం
- సంస్మరణ సభలో వక్తలు
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

సంస్మరణ సభలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

అనంతపురం, జులై 27 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం నగరంలో హెచ్ఎల్‌సి కెనాల్ వద్ద ఉన్న వీకే మెమోరియల్ హాల్‌లో సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో కమ్యూనిస్టు పార్టీ మాజీ శాసనసభ్యులు వికే ఆదినారాయణ రెడ్డి సతీమణి వీకే పార్వతమ్మ సంస్మరణ సభ నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, కమ్యూనిస్టు పార్టీ నాయకులు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ.. జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో గుర్తుండిపోయే నాయకులు కామ్రేడ్ ఐదుకల్లు సదాశివన్, నీలం రాజశేఖరెడ్డి, తరిమెల నాగిరెడ్డి, వి.కె.ఆదినారాయణ రెడ్డితోపాటు, ఆదినారాయణ రెడ్డి సతీమణి కీర్తిశేషులు కామ్రేడ్ వి.కె.పార్వతమ్మ పాత్ర రాజకీయంగా వినూత్నంగా నిలిచిందన్నారు. పార్వతమ్మ 1926లో శింగనమల మండలంలోని తరిమెల గ్రామంలో జన్మించి చిన్ననాటి నుంచే అనేక కష్టాలు ఎదుర్కొన్నారన్నారు. 1946లో వి.కె.ఆదినారాయణరెడ్డితో వివాహం తరువాత ఆమె జీవితం పూర్తిగా కమ్యూనిస్టు ఉద్యమంతో మమేకమైందన్నారు. ఉద్యమ నాయకులు, కార్యకర్తలకు ఆశ్రయంగా నిలిచిన ఆమె ఇంటిని పార్టీ శిక్షణ కేంద్రంగా మార్చారు అని పేర్కొన్నారు. జై ఆంధ్ర ఉద్యమంలో ఎదురైన రాళ్లదాడి సమయంలోనూ ధైర్యంగా నిలిచిన ఆమె, ఉద్యమ పట్ల ఎనలేని నమ్మకంతో పోరాటం జరిగిందన్నారు. ఆమె పార్టీ ఆశయాల పట్ల అస్థిరమైన సంఘటనలలోనూ నిలదొక్కుకొని, వికే పార్వతమ్మ లేని లోటు పార్టీకి తీవ్రమైన నష్టమని పేర్కొన్నారు. వి.కె పార్వతమ్మ ఆశయాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్, మాజీ శాసనసభ్యులు విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఏఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు శ్రీనివాసులు నాయుడు, వి.కే.రంగా రెడ్డి, మానవతా రక్తధాతల బృందం కన్వీనర్ తరిమెల అమర్నాథ్ రెడ్డి, ప్రముఖ న్యాయవాది ఐదుకల్లు రవీంద్ర నాథ్, సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, సిపిఎం జిల్లా కార్యదర్శి నల్లప్ప, శ్రీసత్య సాయి జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, సిపిఐ (ఏం.ఎల్) పార్టీ జిల్లా కార్యదర్శి ఇండ్ల ప్రభాకర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు సోమశేఖర్ రెడ్డి, సిపిఐ ఎంఎల్ పార్టీ నాయకులు చంద్రశేఖర్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిలు నారాయణస్వామి, మల్లికార్జున కార్యదర్శులు రాజారెడ్డి, నాయకులు రామకృష్ణ, శ్రీరాములు, రమణయ్య, నారాయణస్వామి, రాజేష, కృష్ణుడు, కుళ్లాయిస్వామి వివిధ నియోజకవర్గాల సిపిఐ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ హయాంలోనే సహకార సంఘాలు వృద్ధి చెందాయి

- పార్టీకి అంకితభావంతో పని చేస్తే ఎప్పటికైనా గుర్తింపు ఉంటుంది
- ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

సింగిల్ విండో అధ్యక్షులుని సన్మాని స్తున్న ఎమ్మెల్యే, గుండుమల తదితరులు

అగళి, జూలై 27 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ హయాంలోనే సహకార సంఘాలు అభివృద్ధి చెందాయని ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పే స్వామి, జిల్లా సహకార సంఘం అధ్యక్షులు కేశవరెడ్డి అన్నారు. నతూనంగా సింగిల్ విండో అధ్యక్షునిగా కుమా రస్వామి ప్రమాణస్వీకారం చేశారు. ప్రమాణ స్వీకార కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి, జిల్లా ఎడిసిసి బ్యాం కు చైర్మన్ కేశవరెడ్డి, రాష్ట్ర టిడిపి కార్యదర్శి శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ.. ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు రైతుల పక్ష పాతి అని, రైతుల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడతారని, త్వరలోనే కేంద్ర మిచ్చే పిఎం కిసాన్ 6వేలతో కలిపి 20వేల రూపాయలను రైతులకు విడతల వారీగా వేస్తుందని, ఖరీఫ్ సీజన్‌లో రైతులకు సబ్సిడిలకే విత్తనాలు అందిం చామని, సహకార బ్యాంకు లో రైతులకు తక్కువ వడ్డీకే పంటల రుణాలను అందిస్తున్నామని, లాంగ్ టర్మ్ రుణాలను కూడా ఇవ్వడంతోపాటు ఎరువుల ను కూడా సహకార సంఘాల ద్వారా తెలుగుదేశం ప్రభుత్వం అంది స్తోంది. ఒకప్పుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కర్షక పరిషత్‌ను కూడా ఏర్పాటు చేశారని, రైతుల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమ న్నారు. 90 శాతం సబ్సిడితో డ్రిప్, స్ప్రింక్లర్లను అందజేయడ ంతోపాటు ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం సబ్సిడితో అందజేస్తున్నారని తెలిపారు. మండలకేంద్రమైన అగళి సహకార బ్యాంకుకు భవనం లేదని, మధూడి బ్యాంకు కూలడా నికి సిద్ధంగా ఉందని ఏడిసిసి జిల్లా అధ్యక్షులకు విన్నవిం చుకోగా అప్పటికప్పుడే కేశవరెడ్డి అర్ధాంతరంగా ఆగిన భవనాలను పూర్తి చేయించడంతోపాటు మధూ డిలో భవన నిర్మాణానికి, భవన నిర్మాణానికి అంగికరించడం తోపా టు ఈ నెల లోనే ఈ భవనాల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని చేయ నున్నట్లు తెలిపారు. ఎప్పుడు రైతుల సంకే మం కోసం తెలుగు దేశం పార్టీ కృషి చేస్తుందని, ఉపాధి హామీలో రైతు లకు విరి విగా పండ్ల మొక్కలను అందించ డంతోపాటు భూ గర్భ జలాలు అడుగ ంటకుండా ఫ్యూరం పాండ్లు, పొలాల్లో గట్లు వేయడం లాంటివి చేస్తున్నా మన్నారు. ఇప్పటికే అగళి సహకార బ్యాంకులో 14 కోట్ల లావా దేవీలు జరుగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎంఎస్. రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి, జిల్లా ఏడిసి బ్యాంకు అధ్య క్షులు కేశవరెడ్డి, రాష్ట్ర టిడిపి కార్యదర్శి శ్రీనివాసమూర్తి, మార్కె ట్‌యార్డు చైర్మన్ గురుమూర్తి, జడ్పిటిసి ఉమేష్, సింగిల్ విండో అధ్య క్షులు కుమా రస్వామి, కన్వీనర్ తిప్పేస్వామి, మాజీ ఎంపిపి బసవరాజు, క్లస్టర్ ఇన్‌చార్జ్ శివకు మార్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, రమేష్, ఎంపిపి రేణుకా కామరాజు, మంజునాథ్, ఎస్పి.చలపతి, తిమ్మరా జు, బూతరాజు, సురేష్, లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచు శివలింగప్ప, తిమ్మ ప్ప, ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్, మార్కెట్‌యార్డు డైరెక్టర్ శిల్పాకెంచు యాదవ్, జయ రామ్, నందీష్, గణేష్, రవికుమార్, రాజ్ గోపాల్, గురునాథ్, పుట్టన్న, తిప్పే స్వామి, రెడ్డి, శివన్న తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ గురుకులాల్లో పెరగనున్న సీట్లు ...!

- ఐదో తరగతిలో బాలికలకు 140, బాలురుకు 40 సీట్లు
- జిల్లా కలెక్టర్ల అనుమతి కోసం ఫైల్స్ పంపిన డీసీవో
- అనుమతి వచ్చిన వెంటనే పరీక్ష రాసిన విద్యార్థులతోనే సీట్లు భర్తీ

వార్త ప్రభావం

అనంతపురం న్యూటౌన్, జూలై 27 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకులాలు-డా.బిఆర్.అంబేద్కర్ గురుకులాల్లో సీట్లకు డిమాండ్ ఉండటంతో వసతి సదుపాయం ఉన్న గురుకులాల్లో ఐదో తరగతికి 180 సీట్లు పెంచుకోవడానికి డీసీవో జిల్లా కలెక్టర్ల అనుమతి కోసం ఫైల్స్‌ను పంపించారు. అనుమతి వచ్చిన వెంటనే సెక్రెటరీ అనుమతి కోసం ఫైల్స్ పంపనున్నారు. అక్కడ నుండి కూడా అనుమతి వచ్చిన వెంటనే ఇది వరకు ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థులతోనే ఈ సీట్లను భర్తీ చేయనున్నారు.

ఉమ్మడి అనంతపురం జిల్లాలో 16 ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకులాలు-డా.బిఆర్.అంబేద్కర్ గురుకులాలున్నాయి. 2025-26 విద్యా సంవత్సరంలో ఐదవ తరగతిలో 1200 సీట్లకు 7593 దరఖాస్తులు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 1040 సీట్లకు 4944 దరఖాస్తులు వచ్చాయి. అయితే ఆ ఖాళీ సీట్లను ప్రవేశ పరీక్ష నిర్వహించి అందులో వచ్చిన మార్కులు-ర్యాంకు ఆధారంగా, పాదర్శకంగా, ప్రభుత్వ నిబంధనల ప్రభుత్వ నిబంధనల ప్రకారంగా సీట్లు భర్తీ చేశారు. ఇంకా వందలాది మంది విద్యార్థులు నేటికీ సీట్లు కోసం డీసీవో కార్యాలయం చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. అంతే కాకుండా ప్రజా ప్రతినిధులు కూడా సీట్లు కోసం సిఫారస్సు లేఖలను పంపిస్తున్నారు. ఇదే విషయంపై జూన్ 19న వార్త దినపత్రికలో గురుకులం సీట్లకు భారీ డిమాండ్...! అనే శీర్షికతో కథనం ప్రచురితం అయ్యింది. ఈ కథనానికి డీసీవో జయలక్ష్మి స్పందించారు. ఐదవ తరగతికి బాలికలకు కురుగుంటలో 10 సీట్లు, కొర్రపాడు-20, గుత్తి-20, ఉరవకొండ-20, బ్రహ్మసముద్రం-10, తిమ్మాపురం-10, అమరాపురం-20, నల్లమాడ-20, హిందూపురం-10, బాలురకు రోళ్ల-20, హిందూపురం-20 మొత్తం 140 సీట్లు పెంచడానికి ఆయా గురుకులాల్లో వసతి ఉందని రెండు జిల్లాల కలెక్టర్ల అనుమతి కోసం డీసీవో వేర్వేరుగా ఫైల్స్‌ను పంపించడం జరిగింది. శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఫైల్‌కు అమోదం తెలిపారు. అనంతపురం జిల్లా కలెక్టర్ ప్రస్తుతం శిక్షణ వెళ్లారు. తిరిగి ఆగస్టు రెండో వారంలో జిల్లాకు రానున్నారు. జిల్లా కలెక్టర్ వచ్చిన వెంటనే ఆ ఫైల్‌కు ఆమోదం తెలుపునున్నారు. ఆ తర్వాత సెక్రెటరీ అనుమతి తీసుకోనున్నారు. అంతే కాకుండా రోళ్ల గురుకులంలో మొదట 960 సీట్లకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ప్రస్తుతం 560 సీట్లు మాత్రమే భర్తీ చేశారు. ఆ గురుకులంలోనే ఈ విద్యా సంవత్సరానికి ఇంకా 400 సీట్లు పెంచడానికి రాష్ట్ర కార్యాలయానికి డీసీవోకు మౌఖికంగా ఆదేశాలు వచ్చాయి. త్వరలోనే అందుకు సంబంధించిన ఉత్తర్వులు కూడా రానున్నాయి. అలా సీట్లు పెరగడం వలన 580 మంది విద్యార్థులు అంబేద్కర్ గురుకులాల్లో చదువుకోవడానికి అవకాశం దక్కనుంది. ఈ సీట్లను ఇది వరకు ప్రవేశ పరీక్ష వ్రాసిన విద్యార్థులతోనే భర్తీ చేయనున్నారు. సీట్లు కోసం మధ్యవర్తులను నమ్మకూడదని, అర్హులైన విద్యార్థులకు తాము స్వయంగా ఫోన్‌కు సమాచారం ఇస్తామని డీసీవో జయలక్ష్మి తెలిపారు.

నీలకంఠాపురంలో మాజీ మంత్రులు జానారెడ్డి, రఘువీరా భేటీ

- ఆలయాలను సందర్శించిన జానా రెడ్డి
- అనంతపురంలో వైసిపి నేత అనంత ఇంటికి జానారెడ్డి, రఘువీర

అనంతపురంలో వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామరెడ్డి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి, సిడబ్ల్యూసి మెంబర్ రఘువీర రెడ్డి.

సిడబ్ల్యుసి సభ్యుడు రఘువీరారెడ్డి స్వగ్రామం నీలకంఠాపురంలో ఆలయాలను సందర్శిస్తున్న మాజీ మంత్రి జానారెడ్డి

అనంతపురం, జూలై 27 ప్రభాతవార్త బ్యూరో

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కీలక మంత్రులుగా పనిచేసిన జానారెడ్డి, ఎన్.రఘువీరారెడ్డి నీలకంఠాపురంలో ఆదివారం సమావేశం అయ్యారు. తెలంగాణ కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి జానారెడ్డి అనంతపురం జిల్లా పర్యటన చర్చనీయాంశంగా మారింది. మాజీ మంత్రి జానారెడ్డి ప్రత్యేకంగా సిడబ్ల్యూసి సభ్యుడైన మాజీ మంత్రి రఘువీరారెడ్డి స్వగ్రామం నీలకంఠాపురంకు వెళ్లారు. ఆయన వెంట ఏపీ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, తదితర నాయకులు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా నీలకంఠాపురంలో రఘువీరారెడ్డి ప్రత్యేకంగా నిర్మించిన నీలకంఠాపురం గ్రూప్ ఆఫ్ టెంపుల్స్‌ను మాజీ మంత్రి జానారెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం అనంతపురంలోని వైసీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి ఇంటికి మాజీ మంత్రులు జానారెడ్డి, రఘువరెడ్డి తదితరులు వచ్చారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు అనంత వెంకట్రామిరెడ్డితో ఉన్న స్నేహం, అనుబంధంతో మాజీ మంత్రులు వారి ఇంటికి వెళ్లినట్లు తెలుస్తోంది. అనంతపురంలో జరిగిన ఓ వివాహ కార్యక్రమంలో మాజీమంత్రి జానారెడ్డి, తదితర నాయకులు హాజరైనట్లు సమాచారం.

వైభవంగా రేణుకా యల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన

అల్పసంఖ్యాక వర్గాల అభ్యున్నతి కోసం పని చేస్తాను..ఎమ్మెల్యే దగ్గుపాటి

ఎస్సీ వర్గీకరణ ఫలితాలు పల్లెకు చేరాలి

దాతల దాతృత్వం అమూల్యం

వైభవంగా రేణుకా యల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన

వైభవంగా సత్య సాయి ప్రేమ ప్రవాహ రథోత్సవం

4 >>

02ATP27_02ATP27.qxd 27-07-2025 PM 11:20 Page 1

సింగల్ విండో అధ్యక్షుల ప్రమాణ స్వీకారం

కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, సింగల్ విండో అధ్యక్షుడు దాస్ రెడ్డి,

మడకశిర టౌన్ జులై 27 ప్రభాతవార్త

మడకశిర నియోజకవర్గం రోళ్ల, ఆగళి మండలాల సింగల్ విండో అధ్యక్షులు ఆదివారం కొలువుదీరారు. రోళ్ల మండలం సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, ఆగళి మండలం సింగల్ విండో అధ్యక్షులు కుమారస్వామి ప్రమాణ స్వీకారం చేశారు. మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తో కలిసి రెండు మండలాల్లో ప్రమాణ స్వీకారం కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లకు రోళ్ల, ఆగళి మండలాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. సింగల్ విండో అధ్యక్షులు ప్రమాణస్వీకారం అనంతరం వారిని ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ లు అభినందించారు. పార్టీ తమకు అప్పగించిన బాధ్యతలను గౌరవించాలని, ప్రజలకు, కార్యకర్తలకు ఉత్తమ సేవలు అందించాలని కాంక్షించారు.

టిడిపి నుంచి వైసీపీలోకి..

వేణురెడ్డి సమక్షంలో కండువాలు వేసుకున్న దృశ్యం

హిందూపురం టౌన్ జులై 27 ప్రభాతవార్త

పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ ముఖ్య నేత గుడ్డంపల్లి వేణురెడ్డి సమక్షంలో ఆదివారం పట్టణ పరిధిలోని 12 వ వార్డుకు చెందిన టిడిపి సానుభూతిపరులు స్థానిక నాయకులు వాల్మీకి వెంకటేష్ సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కండువాలు కప్పి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ 2024 ఎన్నికలలో భాగంగా చంద్రబాబు నాయుడు హామీలను నమ్మి ఆ పార్టీ కోసం పనిచేశామని, ఏడాది గడుస్తున్నా హామీలు నెరవేర్చకపోవడంతో విసుగు చెంది వైఎస్ఆర్సిపి పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో శ్రీరామ, నంద, శివ, అంజి, రామంజి, రమేష్, అతావుల్లా, షఫీ, సుభాన్, రాము, రవి, ముస్తాక్, మంజు తదితరులు వున్నారు. కార్యక్రమంలో స్థానిక వార్డు ఇన్చార్జిలు సహేరా భాను, సీనియర్ నాయకులు శ్రీరాములు గౌడ్, డిష్ చాంద్ పాల్గొన్నారు.

గ్రామాల్లో బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ

కార్యకర్తలతో కలిసి పర్యటిస్తున్న దీపిక

హిందూపురం జులై 27 ప్రభాతవార్త

గడపగడపకు ప్రచారం దృశ్యం

రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న బాబు షూరిటీ.. మోసం గ్యారెంటీ కార్యక్రమం హిందూపురం నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ దీపికా వేణురెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని గోళ్ళాపురం, తూముకుంట, సంతేబిదునూరు గ్రామాల్లో ఆదివారం చేపట్టారు. వైసీపీ మండల కన్వీనర్ రాము నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో దీపిక మాట్లాడుతూ ప్రతి గడపగడపకు తిరిగి చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్6 హామీలను గాలికి వదిలేశారని ప్రజలకు వివరించారు. అధికారంలోకి వచ్చి 13 నెలలు కావస్తున్న ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని, చంద్రబాబును నమ్మి ఓటు వేసినందుకు అన్ని వర్గాల ప్రజలు మోసపోతున్నారని ప్రజలు దీనిని గమనించి రాబోవు రోజులలో ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి మధుమతి రెడ్డి, వైయస్సార్సిపి ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే ,ఎంపీ,మాజీ ఎమ్మెల్సీలు రాక



గణేష్

అమరాపురం జూలై 27 ప్రభాతవార్త

మండలంలోని తెలుగుదేశం బిజెపి జనసేన కుటుంబ సభ్యులు సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు అమరాపురం నకు తరలిరావాలని మండల జనసేన పార్టీ యువ నాయకుడు నూతన సహకార సంఘం అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరిస్తున్న గణేష్ తెలిపారు. మండలకేంద్రం లోని ఎంపీడీవో కార్యాలయం వద్ద సహకార సంఘం అధ్యక్షుడిగా గణేష్ మరియు డైరెక్టర్లుగా దాదా పీర్, ధనంజయ ప్రమాణ స్వీకారం చేయుచున్నాము. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ బీకే పార్థసారథి, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి,ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ కేశవరెడ్డి హాజరవుతున్నారు. కావునమండలంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, కన్వీనర్లు ,మాజీ కన్వీనర్లు ,సీనియర్ నాయకులు ముఖ్య నాయకులు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు ,జడ్పిటిసి ,మాజీ జడ్పిటిసిలు, సర్పంచులు, మాజీ సర్పంచులు, మండల్ తెలుగుదేశం పార్టీ కమిటీ సభ్యులు ,బూత్ , క్లస్టర్, యూనిట్ ఇన్చార్జిలు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డ్ మెంబర్స్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు ,ఆయకట్టు అధ్యక్షులు, డైరెక్టర్లు,డీలర్ సంఘం అధ్యక్షులు, డీలర్లు, పార్టీ అనుబంధ నాయకులు, పంచాయతీ, గ్రామ కమిటీ సభ్యులు, కూటమి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో తరలి రావాలని ఆయన కోరారు.

పెళ్లికి వచ్చి లాడ్జిలో పేకాట

- 24 మంది అరెస్ట్

హిందూపురం జులై 27 ప్రభాతవార్త

స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న లాడ్జిలో పేకాట ఆడుతున్న వారిని పోలీసులు అరెస్టు చేశారు. శని, ఆదివారాల్లో హిందూపురంలోని ముద్దిరెడ్డిపల్లికి చెందిన తమ వారి వివాహ కార్యక్రమాల్లో లో పాల్గొనేందుకు సోమందేపల్లి కి చెందిన వారు ఇక్కడికి వచ్చి లాడ్జిలో రెండు రూములు అద్దెకు తీసుకున్నారు. శనివారం సాయంత్రం రిసెప్షన్లో పాల్గొన్న అనంతరం రూముల్లో పేకాట ఆడుతుండగా వచ్చిన సమాచారం మేరకు పోలీసులు అర్ధరాత్రి 12.30 గంటల సమయంలో లాడ్జిపై దాడి చేశారు. అప్ గ్రేడ్ సిఐ ఆంజనేయులు, రూరల్ సీఐ జనార్ధన్, టూ టౌన్ సీఐ కరీం నేతృత్వంలో రూముల్లో తనిఖీలు జరిపి 24 మందిని అరెస్టు చేశారు. వారి నుంచి రూ. 51,700 నగదును స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా రెండు ద్విచక్ర వాహనాలను కూడా స్వాధీనం చేసుకుని స్టేషన్ కు తరలించారు.

ఎమ్మెల్యే, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులను సన్మానిస్తున్న నాయకులు

ఎమ్మెల్యే, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులను సన్మానిస్తున్న దృశ్యం

అగళి, జులై 27 ప్రభాతవార్త

సింగిల్ విండో అధ్యక్షులు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా హాజరైన ఎమ్మెల్యే ఎంఎస్. రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి, జిల్లా ఎడిసిసి బ్యాంకు అధ్యక్షులు కేశవరెడ్డితోపాటు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్య దర్శి శ్రీనివాస్మూర్తిలను మండలం లోని తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు గజమాలతోపాటు శాలువాలతో ఘనంగా సన్మానించారు. నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం పాటుపడే నాయకులను సన్మానించుకోవడం ఆనందించ దగ్గ విషయమని నాయకులు కొనియాడారు. అదే విధంగా సహకార బ్యాంకు సిబ్బంది, ఏపిఓ మంజునాథ్, టిఎ గిరీష్, ఫీల్డ్ అసిస్టెంట్ రఘు, వారి బృందం ఘనంగా సన్మానించింది.

ఎరుకుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా దేవరకొండ ఉమాశంకర్

ఉమాశంకర్

గోరంట్ల, జూలై 27 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఎరుకల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా శ్రీసత్యసాయి జిల్లా ఎస్సి, ఎస్టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్, గోరంట్ల పట్టణానికి చెందిన దేవరకొండ ఉమాశంకర్‌ను ఎంపిక చేసినట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుంభా రాంబాబు తెలిపారు. ఈ సందర్భంగా దేవరకొండ ఉమాశంకర్ మాట్లాడుతూ తనపైన నమ్మకంతో ఆంధ్రప్రదేశ్ ఏరుకుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రాష్ట్ర నాయకులు ఎన్నుకున్నారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎరుకల జాతి అభివృద్ధి, ఎరుకల జాతి ఐకమత్యం, జాతి హక్కు సాధన కోసం సామాజిక సేవా దృక్పథంతో అభివృద్ధి ధ్యేయంగా జాతి ఉనికి ఆత్మగౌరవాన్ని కాపాడడం కోసం, సంఘం బలోపేతానికి కృషి చేస్తానన్నారు. రాష్ట్ర అధ్యక్షులు కుంభా రాంబాబు కమిటీ సమిష్టి నిర్ణయం మేరకు జాతికి సంఘానికి అవసరమని భావించి తనను ఆంధ్రప్రదేశ్ ఎరుకల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించారన్నారు. తనను ఎంపిక చేసిన రాష్ట్ర అధ్యక్షులు కుంభా రాంబాబు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సాకే చిరంజీవి, రాష్ట్ర కమిటీ సభ్యులకు దేవరకొండ ఉమాశంకర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

బదిలీ అయిన కార్యదర్శిలకు సన్మానం

కార్యదర్శిలను సన్మానిస్తున్న ఎంపిపి సర్పంచు

అగళి, జులై 27 ప్రభాతవార్త

కోడిపల్లి పంచాయితీలో కార్యదర్శిగా పని చేసిన వేణు, అగ్రికల్చర్ అసిస్టెంట్‌గా పని చేసిన వసంత్‌నాయక్‌లను ఘనంగా ఎంపిపి రేణుకా కామరాజు, సర్పంచు నరసింహమూర్తి, మాజీ ఎంపిటిసి మల్లిక, నాయకులు రమేష్, తిప్పేస్వామి, రంగప్ప, సునీల్ రంగారెడ్డి, తిప్పేస్వామి, రెడ్డి, చిక్కతిమ్మప్ప తదితరులు శాలువా, పూలమాలలతో సన్మానించడంతోపాటు వారి సేవలను కొనియాడారు.

టిడిపి నాయకులచే డెక్కన్ చాయ్ సెంటర్ ప్రారంభం

ప్రారంభోత్సవంలో పాల్గొన్న నాయకులు

అమరాపురం జూలై 27 ప్రభాతవార్త

మండల కేంద్రమైన అమరాపురంలో వీరాపురం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త కృష్ణమూర్తి నూతనంగా ఏర్పాటుచేసిన డెక్కన్ ఛాయ్ సెంటర్ ను సహకార సంఘం అధ్యక్షుడు గణేష్, టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, టిడిపి మండల ప్రధాన కార్యదర్శినాగరాజు, క్లస్టర్ కో కన్వీనర్ చెన్నప్ప, టిడిపి నాయకుడు మంజునాథ్ లు దేవతా పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన టిడిపి నాయకులకు డెక్కన్ చాయ్ సెంటర్ యజమాని కృష్ణమూర్తి శాలువా పూలమాలలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, గౌడనకుంట డీలర్ నాగరాజ్, మాజీ ఎంపీటీసీ చంద్రప్ప, మంజునాథ్, రామ్మూర్తి, తమ్మడేపల్లి టిడిపి కన్వీనర్ నాగరాజు, రఘు, దేవరాజ్,డీలర్ జయప్ప,డైరెక్టర్ దాదాపీర్, లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి రాష్ట్ర అధ్యక్షుని జిల్లా పర్యటన విజయవంతం చేద్దాం

-పార్టీ సమీక్ష సమావేశంలో బిజెపి మండల అధ్యక్షుడు లక్ష్మినారాయణ పిలుపు

గోరంట్ల, జులై 27 ప్రభాతవార్త

గోరంట్ల మండలంలో శ్రీసత్యసాయి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్ ఆదేశాల మేరకు ఈ నెల 31వతేదీ గురువారం బిజెపి రాష్ట్ర రథసారథి పివిఎన్ మాధవ్ పర్యటన సందర్భంగా మండలంలోని భారతీయ జనతా పార్టీ నాయకులతో ఆదివారం సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా రాష్ట్ర అధ్యక్షులు పర్యటన పుట్టపర్తిలో జరగబోయే కార్యక్రమానికి మండలం నుండి భారీ ఎత్తున బిజెపి నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లాలని మండల బిజెపి అధ్యక్షులు బోయ లక్ష్మినారాయణ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మేదర శ్రీనివాసులు, సీనియర్ నాయకులు శంకర్‌రెడ్డి, నాగరాజ్‌యాదవ్, వెంకటాచలం, శంకర్, కచల హరీష్, వడల చంద్రరెడ్డి, జెకె జగన్‌మోహన్, అశోక్, కళ్యాణ్, జయరాంనాయక్, వెంకటేష్, రామాంజనమ్మ, పార్వతిబాయి, లక్ష్మీ పార్వతి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

తండ్రి, కూతుర్లు ఆత్మహత్యయత్నం

బెలుగుప్ప, జులై 27 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల పరిధిలో నక్కలపల్లి గ్రామంలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం పొందుతున్న రమేష్‌రెడ్డి (38) భార్య దివ్య చిన్న చిన్న గొడవలతో మొదలై ఆదివారం రోజు అతను గుత్తు చేసుకుంటున్న తోటలోకి వెళ్లి రమేష్‌రెడ్డి తన ఇద్దరు కూతుళ్లు కుందనే ధ్వని (5), చైత్ర (3) విషపు గుళికలు మింగి ఆత్మహత్యకు పాల్పడి తోటలోనే పడిపోయారు. వెంటనే వారి బంధువులు వెంటనే గమనించి అనంతపురంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించగా ప్రస్తుతం చికిత్స పొందుతున్నారని బంధువులు తెలిపారు. రమేష్‌రెడ్డి బాగున్నాడని, కూతుళ్ల పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు.

ఖాకీ కర్తవ్యంలో..."శేఖర్" శభాష్

- జిల్లా ఎస్పి రత్న, పెనుకొండ డిఎస్పి నరసింగప్ప సమక్షంలో బెస్ట్ సర్వీస్ అవార్డు

ఎస్పి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న గోరంట్ల సిఐ శేఖర్

గోరంట్ల, జూలై 27 ప్రభాతవార్త

శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, దొంగలు దోచుకెళ్లిన సొమ్ము రికవరీ, కేసుల విచారణలు వేగవంతం ఇలా అనునిత్యం శాంతి భద్రతల నియంత్రణ కోసం తన కర్తవ్యంలో రాజీలేని విధి నిర్వహణలో ఉన్నతాధికారుల ప్రశంసలు పొందారు గోరంట్ల సిఐ బోయ శేఖర్. గోరంట్ల పోలీస్‌స్టేషన్‌లో ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి నేటి వరకు బోయ శేఖర్ తన విధి నిర్వహణలో ఉన్నతాధికారుల మెప్పు పొందుతూ ఒకవైపు నేరాల నియంత్రణ, నమోదు అయిన కేసుల్లో వేగవంతమైన విచారణ చేస్తూ శనివారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని పుట్టపర్తిలో జిల్లా ఎస్పి రత్న చేతుల మీదుగా ఉత్తమ సేవల ప్రశంసా పత్రాన్ని సిఐ శేఖర్ అందుకున్నారు. గోరంట్ల మండల పరిధిలో ఇటీవల పలు రకాల కేసుల్లో నమోదైన చోరీ కేసుల్లో 28 లక్షలు రికవరీ, స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసులు లోక్‌అదాలత్ ద్వారా కేసుల రాజీ పరిష్కారంతో పాటు నమోదైన పలు రకాల జనరల్ కేసుల విచారణ వాటి వేగవంతంపై మంచి ఫలితాలు సాధించడంతో జిల్లా పోలీసు అధికారులు అభినందిస్తూ సిఐ బోయ శేఖర్‌కు ఉత్తమ సేవా అవార్డును అందచేసి అభినందించారు.

కానిస్టేబుల్ రవికుమార్‌కు జిల్లా ఎస్పి చేతుల మీదుగా ప్రశంసా పత్రం

గోరంట్ల, జూలై 27 ప్రభాతవార్త

ప్రశంసా పత్రం అందుకుంటున్న దృశ్యం

జిల్లా ఎస్పి వి.రత్న గోరంట్ల కాని స్టేబుల్ రవికుమార్‌కు ప్రత్యేక ప్రశంసా పత్రం అందచేశారు. గోరంట్ల పోలీస్‌స్టేషన్ విభాగంలో నిత్యం అందిస్తున్న సేవలకు గాను గోరంట్ల కాని స్టేబుల్ రవికుమార్‌ను అభినందిస్తూ ఈ ప్రశంసా పత్రం అందచేశారు. ఎస్పి రత్నకు కానిస్టేబుల్ రవికుమార్ కృతజ్ఞతలు తెలియచేశారు.

ఉచిత కంటి వైద్య శిబిరం..!

రైటప్:1 కంటి చూపులు పరిశీలిస్తున్న వైద్యులు

ధర్మవరం రూరల్ జూలై 27 ప్రభాతవార్త

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి చికిత్స శిబిరమును నిర్వహించిట్లు అధ్యక్షులు ఆకులేటి రమేష్ బాబు, కార్యదర్శి ఉలవల నాగేంద్ర, కోశాధికారి కొత్తపాలెం వెంకటేష్ కుమార్ తెలిపారు. పట్టణం లోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణములో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాని కి ముఖ్య అతిథులుగా లయన్స్ కంటి ఆసుపత్రి వ్యవస్థాపకులు పిట్టా వెంకటస్వామి అధ్యక్షతన దాతల సహాయ సహకారములతో ఈ క్యాంప్ ను నిర్వహించినట్ల తెలిపారు. నేటి క్యాంపు దాతగా కీర్తిశేషులు పళ్లెం నాగమ్మ, పళ్లెం శ్రీనివాసులు జ్ఞాపకార్థం వీరి కుమారులు పళ్లెం వేణుగోపాల్ వారి కుటుంబ సభ్యులు నిర్వహించడం జరిగిందన్నారు.ఈ శిబిరంలో 73 మంది కంటి రోగులు పాల్గొనగా అందులో 54 మందిని ఆపరేషన్ కు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ధర్మవరం పట్టణ గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు కంటి వైద్య చికిత్సలను అందిస్తూ వేల సంఖ్యలో ఆపరేషన్లను ఉచితంగా నిర్వహిస్తూ, ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేస్తూ పేద ప్రజల కంటి వెలుగును ప్రసాదించడం మాకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందీ పండితులు వేణుగోపాలచార్యులు,అధ్యాపకులు శ్రీనివాసులు రెడ్డి మెటికల కుళ్లాయప్ప, ముక్తాపురం కృష్ణ, పుట్లూరు నరసింహులు, రాజగోపాల్, హరీష్, గోసే రాధాకృష్ణ, కంటి టెక్నీషియన్ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై పోలీసులు దాడి

ధర్మవరం రూరల్ జూలై 27 ప్రభాతవార్త

పేకాట స్థావరంపై దాడులు చేస్తున్న పోలీసులు

మండల పరిధిలోని దర్శనముల గ్రామ సమీపంలో ఆదివారం గ్రామీణ ఎస్ ఐ శ్రీనివాసులు తమ సిబ్బందితో కలిసి వెళ్లి పేకాట స్థావరం పై దాడి చేసి 6 గురు పేకాట రాయళ్లను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 6,600/ స్వాధీనం చేసుకోవడం జగిందన్నారు. పేకాట, మట్కా, జూదం, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడ చట్ట రీత్యా నేరమని అలాంటి వాటికి పాల్పడిన,ప్రోత్సహించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని గ్రామీణ ఎస్ ఐ శ్రీనివాసులు తెలిపారు.

నేడే శ్రీ మంజునాథ వేడుకలు

బెలుగుప్ప, జులై 27 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల కేంద్రంలో శ్రీ మంజునాథ 51వ ఆరాధనోత్సవాల వేడుకల్లో శ్రావణమాసం మొదటి సోమవారం శ్రీమంజునాథగౌరి ఉదయాన్నే సుప్రభాత సేవ, ప్రత్యేక అభిషేకాలు, పూజలు, పురస్కారాలు, నవగ్రహ పూజలు, బిల్వ అర్చన, వచ్చిన భక్తాదులందరికీ తీర్థప్రసాదాలు అందజేస్తారని, వచ్చిన భక్తాదులందరికీ అన్నదాన కార్యక్రమం, సాయంత్రం మేళతాళాలతో మంజునాథ దేవుడు గౌరిని ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అందులో భాగంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనాలని తెలిపారు.

బైక్ చక్రంలో చీర ఇరుక్కుని మహిళ మృతి

గుమ్మఘట్ట జూలై 27 ప్రభాతవార్త

రాయదుర్గం-అనంతపురం జాతీయ రహదారిపై ఆదివారం ఉదయం జరిగిన ప్రమాదంలో ఒకరు మృతి చెందారు స్థానికుల వివరాల మేరకు.. గుమ్మఘట్ట మండలం నేత్రపల్లికి గ్రామానికి చెందిన మసూదమ్మ తమ కుటుంబ సభ్యులతో కలిసి బుల్లెట్ మోటార్ సైకిల్ పై కళ్యాణదుర్గానికి బయల్దేరారు. కదరంపల్లి సమీపంలో చీరకొంగు బైక్ చక్రంలో ఇరుక్కుపోయి కిందపడిపోయింది తీవ్రంగా గాయపడిన ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయిన సంఘటన చోటు చేసుకుంది ఈ సంఘటన జరిగిన విషయాన్ని తెలుసుకున్న కుటుంబం కన్నీరు మున్నీరుగా విలపించారు.

అక్రమ నిర్మాణాలు తొలగింపు

అక్రమ నిర్మాణాలను తొలగిస్తున్న దృశ్యం

కొత్తచెరువు జూలై 27, ప్రభాతవార్త

కొత్తచెరువు మండల కేంద్రంలో నెహ్రూ కూడలి నుంచి నలువైపులా రహదారులు పైకి చేపట్టిన అక్రమ నిర్మాణాల తొలగింపు చర్యలను అధికారులు ఆదివారం కొనసాగించారు. పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ , ఆర్ అండ్ బి జేఈ వన్నూర్‌స్వామి, సీఐ జిఎం శంకర్, ఇంచార్జ్ తాసిల్దార్ బాలాంజనేయులు, మేజర్ పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసరెడ్డి వీఆర్వో నజీర్ మండల సర్వే సురేష్ బాబు స్పెషల్ పార్టీ పోలీస్ ప్రొటెక్షన్, రెండు జేసిబిల తో అక్ర మణాల తొలగింపులు చేపట్టారు .ముఖ్యంగా నాలుగు రోడ్లు కూడలిలో ఉన్న పలు షాపింగ్ కాంప్లెక్స్ ల ఎదుట తొలగింపులు చేపట్టినప్పటికీ పూర్తిస్థాయి తొలగింపులు చేపట్టలేదు . కొద్దిమంది కోర్టు స్టే చూపించడం మరి కొంతమంది వ్యాపారులు దుకాణ సముదాయాల లోని సరుకులను ఖాళీ చేయించుకునేందుకు అధికారుల ను గడువు కోరడంతో వారికి తాత్కాలికంగా వాయిదా వేసినట్లు తెలుస్తున్నది. కాగా పలుచోట్ల బడా బాబుల అక్రమ నిర్మాణాలు తొలగించక పోవడం పలు విమర్శలకు దారి తీస్తున్నది. ముఖ్యంగా రాజకీయ పలుకుబడి ఉపయోగించి వారి అక్రమ నిర్మాణాలపై మినహాయింపులు కోరుతూ ముమ్మర ప్రయత్నాలు సాగిస్తున్నట్లు సమాచారం, ఏది ఏమైనాప్పటికీ అక్రమ నిర్మాణాల తొలగింపు కొత్త చెరువు అభివృద్ధికి ఒక నూతన వరవడిగా పలువురు పేర్కొంటుండ గా అక్రమ నిర్మాణాల తొలగింపుకు తల మొలకలై ఉన్నారు.

శేష వాహనంపై విహరించిన భద్రకాళీ సమేత వీరభద్రస్వామి

-భక్తిశ్రద్ధలతో నవగ్రహ, వాస్తు, మృత్యుంజయ హోమాలు

శేష వాహనంపై ఊరేగుతున్న భద్రకాళీ సమేత వీరభద్రస్వామి

ఉరవకొండ, జూలై 27 ప్రభాతవార్త

ప్రత్యేకాలంకరణలో వీరభద్రస్వామి మూలవిరాట్

ఈనెల 26వ తేదీ నుండి జరుగుతున్న విడపనకల్లు మండలం పాల్తూరు గ్రామంవద్ద వెలసిన ఉండ బండ వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సరం శ్రావణ శుద్ధ తదియ ఆదివారం భద్రకాళీ సమేత వీర భద్రస్వామి శేష వాహనంపై విహరిం చారు. ఆలయ కార్యనిర్వహణ అధి కారి కె.విజయ్‌కుమార్ ఆధ్వ ర్యంలో జరుగుతున్న ఉత్సవాల్లో భాగంగా ఉదయం సుప్రభాతం, వీరభద్ర స్వామికు విశేష ద్రవ్యాలచే అభిషేకం, భద్రకాళీ అమ్మవారికి కుంకుమార్చన, నవగ్రహ, వస్తు, మృత్యుంజయ హోమాలు, సాయంత్రం పునఃపూజ, ఆవాహిత మంటప దేవత, రుద్ర హోమాలు కొనసాగాయి. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన శేష వాహనంపై వీరభద్రస్వామి భద్రకాళీ అమ్మ వార్ల ఉత్సవమూర్తులను కొలువుదీర్చి మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ దాతలు బళ్లారికు చెందిన కె.వీరప్రతాప్, శశికళ దంపతులు, బ్రహ్మోత్సవ కమిటీ సభ్యులు రుద్రప్ప, శశిధర్‌గౌడ్, వీరభద్ర ఆచారి భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

జైలు నుండి ముగ్గురు ఖైదీల విడుదల

విడుదల అయిన జీవిత ఖైదీలు

బళ్లారి సిటీ జూలై 27 ప్రభాతవార్త

బళ్లారి సెంట్రల్ జైలు నుండి ముగ్గురు జీవిత ఖైదు పడిన ఖైదీలను మంచి ప్రవర్తన ఆధారంగా విడుదల చేశారు. విడుదలైన ముగ్గురు బళ్లారికి చెందిన గాదిలింగప్ప, వీరేష్ మరియు కొప్పల్ కు చెందిన యమునురప్ప. ఈ ముగ్గురినీ జిల్లా కలెక్టర్ ప్రశాంత్ కుమార్ మిశ్రా మరియు బళ్లారి సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ లత విడుదల చేశారు. గాదిలింగప్ప హత్య కేసులో, తన భార్య హత్య కేసులో యమునురప్ప మరియు తన కుమారుడు మరియు సోదరుడిని హత్యచేసిన కేసులో వీరేష్ దోషిగా నిర్ధారించబడ్డారు. ముగ్గురికి జీవిత ఖైదు విధించబడింది. వారు బళ్లారి జైలులో 14 సంవత్సరాలు పూర్తి చేసుకున్నారు. ఈ ముగ్గురు జైలు లోపల మరియు శుభ్రపరిచే పనిలో పాల్గొన్నారని జైలు సూపరింటెండెంట్ లత తెలిపారు

వైకుంఠ సమారాధనలో పాల్గొన్న కాపు

వైకుంఠ సమారాధనలో పాల్గొన్న కాపు

బళ్లారి సిటీ జూలై 27 ప్రభాతవార్త

ప్రముఖ విద్యావేత్త బళ్ళారి శ్రీ చైతన్య కాలేజెస్ అధినేత డాక్టర్ పయ్యావుల రాధాకృష్ణ వైకుం

లక్ష్మీనరసింహస్వామి ఆలయ హుండీ ధ్వంసం

ఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

కంబదూరు, జూలై 27, ప్రభాతవార్త

కంబదూరు మండలం తిమ్మాపురం గ్రామంలోని పురాతన లక్ష్మీనరసింహ స్వామి ఆలయ హండీని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసి నట్లు స్థానిక టిడిపి నాయకులు శ్రీకాంత్ ఆదివారం మీడియాకు తెలిపారు. సమాచారాన్ని పోలీసులకు అందించడంతో ఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. శనివారం అర్ధరాత్రి ఈ ఘటన జరిగి ఉండవచ్చని గ్రామస్తులు భావిస్తున్నారు. కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేపడు తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

ఘనంగా ఎం ఈ ఎఫ్ నియోజకవర్గాల సదస్సు

కార్యక్రమంలో మాట్లాడుతున్న మన్నెపాకుల రమేష్

కళ్యాణదుర్గం టౌన్, జూలై 27, ప్రభాతవార్త

పట్టణంలోని కేజీబీ పాఠశాలలో ఆదివారం నియోజకవర్గ ఎం ఈ ఎఫ్ సదస్సును జిల్లా అధ్యక్షులు మన్నేపాకుల రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవరపల్లి బిక్షాలు మాదిగ హాజరై మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జరిగిన పోరాటాల ఫలితంగా ఇటీవల సాధించుకున్న ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఫలితాలను ప్రతి గ్రామానికి చేరేలా ఎస్సీ వర్గానికి చెందిన ఉద్యోగులు సమీక్ష కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశానికి విశిష్ట అతిథిగా ఎం ఈ ఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారి శంకర్ పాల్గొన్నారు. ఎస్సీ వర్గీకరణకు సహకరించి ప్రధాన నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గంగాధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హనుమంతరావు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు హరిగోపాల్, ఎం ఈ ఎఫ్ కళ్యాణదుర్గం నియోజకవర్గం నేతలు లక్ష్మణ్, రవిశంకర్, నగేష్, ఎర్రి స్వామి, చిరంజీవి, మహేష్, మల్లికార్జున, నాగభూషణ,తిప్పే స్వామి, హరికృష్ణ, కిష్టప్ప ,నాగరాజు, రాయదుర్గం వన్నూరు స్వామి, తిప్పేస్వామి, రిటైర్డ్ ఆర్డిఓ వన్నూరప్ప ,అగ్రికల్చర్ కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వర్ధంతి

అబ్దుల్ కలాం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం టౌన్, జూలై 27, ప్రభాతవార్త

కళ్యాణదుర్గం పట్టణంలోని ప్రభుత్వ కళాశాల బాలుర వసతి గృహం నందు వార్డెన్ నాగరాజు, ఎంఈఓ శ్రీధర్ ఆధ్వర్యంలో ఆదివారం దివంగత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి వారు నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ దేశానికి అబ్దుల్ కలాం చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జగదీష్, విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

లక్ష్మీనరసప్ప

గుడిబండ 27 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని మందలపల్లి సింగల్ విండో అధ్యక్షులు,డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మీనరసప్ప మండల ప్రజలను కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు సోమవారం ఉదయం 10 గంటలకు జరిగే సింగిల్ విండో అధ్యక్షుడు మద్దనకుంటప్ప, డైరెక్టర్లు ప్రకాష్, సన్నలింగప్పల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎంఎల్ఏ ఎంఎస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,తెదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, డిసిసి బ్యాంక్ చైర్మన్ కేశవరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవు తారని కావున మండల వ్యాప్తంగా ఉన్న తెలుగుదేశం,బిజెపి,జనసేన పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

వివాహ వేడుకకు హాజరైన మాజీ డీసీఎంఎస్ చైర్మన్

తాడిమర్రి జులై 27 (ప్రభాతవార్త)

వివాహ వేడుకలకు హాజరైన తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి, తదితరులు

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లప్ప గారి రామచంద్రారెడ్డి కుమారుడు రాఘవరెడ్డి మరియు ఎర్రముల లక్ష్మణమూర్తి కుమారుని వివాహ వేడుకలకు డిసిఎంఎస్ మాజీ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయనకు స్థానిక వైసీపీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.

వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కాపు

వివాహానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే కాపు మరియు సతీమణి

గుమ్మఘట్ట జూలై 27,ప్రభాత వార్త

అనంతపురం పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో ఆదివారం జరిగిన గుమ్మఘట్ట మండలం నేత్రపల్లి గ్రామ వాస్తవ్యులు ఆంజనేయులు కుమారుడు పవన్ కుమార్ , లక్ష్మి వివాహ వేడుక లో పాల్గొని నూతన నవవధూవరులను ఆశీర్వదించి నిండు నూరేళ్ళు నూతన నవవధూవరులు దేవుని ఆశీర్వాదాలు దీవెనలు ఉండాలని రాయదుర్గం మాజీ శాసనసభ్యులు కాపు రామచంద్ర రెడ్డి మరియు అనంతపురం జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ కాపు భారతి వధూవరులు ను ఆశీర్వదించారు

ఘనంగా సుబ్రహ్మణ్య నాగవల్లి సమేత నాగ ప్రతిష్ట

నాగ ప్రతిష్ట నిర్వహిస్తున్న ఆలయ సభ్యులు

కనేకల్లు జూలై 27 ప్రభాతవార్త

కనేకల్ మండల కేంద్రంలోని శ్రీ చిక్కనేశ్వర వడియా చెరువు కట్ట పై వెలసిన శ్రీ నాగుల కట్ట దగ్గర గణపతి శ్రీ నాగవల్లి సుబ్రహ్మణ్యేశ్వర నాగప్రతిష్ట అంగరంగ వైభవంగా వేలాది మంది భక్తుల సమక్షంలో ప్రతిష్ట. కార్యక్రమాన్ని రామకృష్ణ చారి ఆధ్వర్యంలో వేద పండితులు డాక్టర్ మల్లికార్జున శర్మ శిష్య బృందం చే గంగపూజ చేసి గణపతి హోమం మరియు అష్ట నవగ్రహాల హోమ నిర్వహణ శ్రీ సుబ్రహ్మణ్య నాగవల్లి సమేత గణపతి ప్రాణ ప్రతిష్ట నిర్వహించారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమ లో తిమ్మలాపురం నాగభూషణ భూదిగుమ్మ గోపాల్ పర్యవేక్షణలో వేలాదిమంది భక్తులు నడుమ గత మూడు రోజులుగా ఈ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని మండలంలోని అనేక భక్తకోటి సహాయ సహకారాలతో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కార్యనిర్వాహకులు నాగభూషణం తెలిపారు. ఎక్సీడ్ బ్యాటరీ డిస్ట్రిబ్యూటర్ దత్త వరుణ్ నాగ ప్రతిష్ట దేవులకు వర్షం పడకుండా రేకుల షెడ్డును నిర్మించారు. ఈ కార్యక్రమంలో తిప్పారెడ్డి పురుషోత్తమ రెడ్డి వారి గోవర్ధన్ రెడ్డి త్రిలోక్ శ్రీనివాసులు హనుమంత రెడ్డి ఆగులూరి శివ తదితరులు పాల్గొన్నారు

బిజెపి బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి

- జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్

కనేకల్లు ఫోటో రైట్ అప్ 1) కార్యకర్తలతో సమావేశమైన బిజెపి జిల్లా అధ్యక్షులు కే రాజేష్

కనేకల్లు జూలై 27, ప్రభాతవార్త

భారతదేశం భద్రత అభివృద్ధి బిజెపితోనే సాధ్యమైందని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ అన్నారు.కణేకల్ పట్టణంలో భారతీయ జనతా పార్టీ మండల కార్యదర్శి క్రాంతికుమార్ మెడికల్ షాప్‌లో ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మన్ కీ బాత్ కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ , రాష్ట్ర నాయకులు సందిరెడ్డి శ్రీనివాస్ , అసెంబ్లీ కన్వీనర్ శ్రీ ఈరోజీ రావు , రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు వసుంధర దేవి , జిల్లా ఉపాధ్యక్షులు సత్యనారాయణ , ఇతర స్థానిక బిజెపి నాయకులతో కలిసి వీక్షించారు. ప్రధాని ప్రసంగాన్ని ఆసక్తిగా పరిశీలించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ మాట్లాడుతూ దేశ అభివృద్ధిపై ప్రధానమంత్రి దృఢనిశ్చయం, యువతపై ఉద్దేశించిన సందేశం, సామాజిక బాధ్యతల పట్ల ఆయన ఇచ్చిన పిలుపు దేశానికి గర్వకారణం పార్టీ కార్యకర్తలకు ప్రేరణనిచ్చాయి అన్నారు. భారతీయ జనతా పార్టీ కనేకల్ మండలంలో బలోపేతం అయ్యేందుకు ప్రతి ఒక్క కార్యకర్త సైనికునిగా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వరల్డ్ లోనే భారతదేశం అంటే ఒక గుర్తింపు వచ్చేలా భారతదేశమంటేనే భయపడేలా చేసిన ఘనత ఒక్క నరేంద్ర మోడీకే సాధ్యమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సానుభూతిపరులు పాల్గొన్నారు

కరెంటు తీగ తెగి గొర్రె మృతి

కంబదూరు, జూలై 27, ప్రభాతవార్త

గొర్రె మృతి చెందిన దృశ్యం

కరెంటు తీగ తెగి గొర్రె మృతి చెందిన సంఘటన కంబదూరు మండల కేంద్రంలోని కోటవీధిలో ఆదివారం చోటుచేసుకుంది. కంబదూరుకు చెందిన దాసరి పెద్ద కుల్లయప్ప గొర్రెలను పోషిస్తూ జీవనం సాగిస్తున్నారు. రోజుమాదిరిగానే గొర్రెలను దొడ్డిలో ఉంచారు . ఆదివారం ఉదయం కరెంటు తీగ తెగి గొర్రెలపై పడడంతో ఒక గొర్రె అక్కడికక్కడే మృతి చెందినట్లు గొర్రెల కాపరి కుళ్లాయప్ప తెలిపారు. మరి కొన్ని గొర్రెలు అపస్మారక స్థితిలో ఉన్నాయని చెప్పారు. ఈ ఘటనతో రూ .20 వేలు నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు.సంబంధిత అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని గొర్రెల కాపరి కోరారు.

నేడు రంగచేడు లో సుపరిపాలన

గుమ్మఘట్ట జూలై 27 ప్రభాతవార్త

మండలం పరిధిలోని రంగచేడు గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు మరియు యువ నాయకులు కాలవ భరత్ పాల్గొంటున్నారు కావున మండల నాయకులు తాజామాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు వార్డు మెంబెర్లు, అనుబంధ కమిటీ సభ్యులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు

ఘనంగా అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలు

నివాళులు అర్పిస్తున్న దృశ్యం

గుత్తి, జూలై 27 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలో ఆదివారం పెన్షనర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో భారతరత్న, మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం 10వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు మాట్లాడుతూ దేశ రక్షణ రంగాన్ని అగ్రస్థానంలో నిలిపి మిస్సైల్ మాన్‌గా ఆయన ఖ్యాతి పొందారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు కుల్లాయిబాబు, రామ్మోహన్, దేవదాస్, శామ్యూల్, నారాయణరెడ్డి, గోవిందప్ప, నారాయణశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

గుత్తిలో సినిమా షూటింగ్

గుత్తి, జూలై 27 ప్రభాతవార్త

షూటింగ్ నిర్వహిస్తున్న దృశ్యం

పట్టణంలోని ఎంఎస్ ఉన్నత పాఠశాలలో ఆదివారం "తెరచాప" సినిమా షూటింగ్ జరిగింది. అనన్య క్రియేషన్ పతాకంపై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. చిన్న పిల్లలు విషపూరిత ఆహారం తిని ఆసుపత్రి పాలైన సంఘటనలను చిత్ర దర్శకుడు జోయల్ జార్జ్ చిత్రీకరించారు. ఈ చిత్రానికి గుత్తికి చెందిన దుర్గం కైలాష్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. చిత్రంలో హీరోగా నవీన్‌రాజ్, హీరోయిన్‌గా పూజ, విలన్‌గా రాజేష్‌నాయక్ నటిస్తున్నారు. సినిమా షూటింగ్‌ను చూసేందుకు పెద్దఎత్తున ప్రజలు తరలికావడంతో ఆ ప్రాంతంలో సందడి నెలకొంది.

ఘనంగా సత్యసాయి ఆరాధన ఉత్సవాలు

ఆరాధన ఉత్సవాలు నిర్వహిస్తున్న దృశ్యం

గుత్తి, జూలై 27 ప్రభాతవార్త

మండలంలోని వన్నెదొడ్డి గ్రామంలో ఆదివారం భగవాన్ సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవంలో భాగంగా ఆరాధన ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో భక్తాదులు స్వామివారికి లక్ష గృహ దివ్య నామ సంకీర్తనలు గావించారు. అనంతరం మారుతి భజన బృందం ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున భక్తాదులు పాల్గొన్నారు.

ఘనంగా అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలు

అబ్దుల్ కలాం విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

గుంతకల్లు, జూలై 27 ప్రభాతవార్త

భారతరత్న, మాజీ రాష్ట్రపతి ఏపిజె అబ్దుల్ కలాం 10వ వర్ధంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. అబ్దుల్ కలాం సేవాసమితి ఆధ్వర్యంలో పట్టణంలోని 60 అడుగుల రోడ్డు వద్ద వున్న కలాం విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు అబ్దుల్ బాసిద్ మాట్లాడుతూ దేశానికి అబ్దుల్ కలాం ఎనలేని సేవ చేశారని కొనియాడారు. తమిళనాడు రాష్ట్రం రామేశ్వరంలో జన్మించిన కలాం శాస్త్రవేత్తగా, 11వ రాష్ట్రపతిగా అనునిక్షేపిత అనుబాంబులను తయారు చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి సభ్యులు లక్ష్మణస్వామి, గుమ్మనూరు రాజేష్, జాకీర్‌హుస్సేన్, దాసరి వికాస్, జిలాన్, తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో విఫలమైన కూటమి ప్రభుత్వం

- వైకాపా నాయకులు

సమావేశంలో మాట్లాడుతున్న వైకాపా నాయకులు

గుడిబండ, జూలై 27, ప్రభాతవార్త

అనేక రకాల హామీలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం హామీల అమలులో పూర్తిగా విఫలమైందని కూటమి ప్రభుత్వ వైఫల్యాలను వైసిపి నాయకులు,కార్యకర్తలు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు హలకూరు కాంతరాజు, వైకాపా మండల కన్వీనర్ డీఎల్ యంజారేగౌడ్ పేర్కొన్నారు. మండలంలోని పిసిగిరి,దేవరహట్టి,కరికెర గ్రామ పంచాయతీ లలో ఆదివారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాబు షూరిటీమోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో అమలు కానీ అనేక హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత ఆ హామీలను అమలు చేయలేదని ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాధమ్మ,జడ్పిటిసి బూతరాజు,దాసరపల్లి శివన్న, అమరాపురం మండల కార్యదర్శి నాగరాజు, మారేగౌడ్ బోరన్న తదితరులు పాల్గొన్నారు.

చిన్న ఆంజినేయస్వామి ఆలయంలో

వైభవంగా విగ్రహ ప్రతిష్టాపనోత్సవం

-రెండు రోజులు భక్తిశ్రద్ధలతో కొనసాగిన హోమాలు, విగ్రహ ప్రతిష్టాపన

హోమం నిర్వహిస్తున్న దృశ్యం

ఉరవకొండ, జూలై 27 ప్రభాతవార్త

ప్రతీష్టించిన సిద్ధి బుద్ధి సమేత వినాయకుని విగ్రహం

పట్టణంలోని 14వ వార్డు కాలమ్మ వీధిలోగల చిన్న ఆంజినేయస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం శ్రావణ శుద్ధ తదియ ఆదివారం సిద్ధి బుద్ధి సమేత వినాయకుడు, నవగ్రహాలు, సుబ్రమణ్యేశ్వర స్వామి, శివలింగం ప్రతిష్టాపనోత్సవం భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా కొనసాగింది. వేద పండితులు ఒ.కె.పద్మనాభశాస్త్రి ఆధ్వర్యంలో ఒ.కె.పవన్‌శర్మ, ఒ.కె.వరుణ్‌శర్మ, నాగార్జునస్వామి బృందం విగ్రహ దాతలు ముద్దలాపురం సాయిసూర్య, ఎక్సైజ్ కానిస్టేబుల్ అంజలి సమక్షంలో విగ్రహ ప్రతిష్టాపనోత్సవం కొనసాగింది. ఉదయం యాగశాల ప్రవేశం, మహా గణపతి పూజ, గణపతి, నవగ్రహ, వాస్తు, రుద్ర, సుబ్రమణ్యేశ్వరస్వామి హోమాలు కొనసాగాయి. విగ్రహ ప్రతిష్టానోత్సవం పూజల్లో అగ్నిమాపకశాఖ అధికారి భీమలింగయ్య సిబ్బంది, భక్తులు పెద్దఎత్తున పాల్గొనగా వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

29 నుంచి గవిమఠం సంస్థానాధీశ్వరుల జీవిత చరిత్ర పురాణ ప్రవచనాలు

-ఉత్తరాధికారి జగద్గురు డాక్టర్ కరిబసవరాజేంద్రస్వామి

ఉరవకొండ, జూలై 27 ప్రభాతవార్త

పట్టణంలోని ప్రసిద్ధ గవిమఠ సంస్థానంలో స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం శ్రావణ మాసం శుద్ధ పంచమి ఈనెల 29వ తేదీ నుండి భాద్రపద మాసం శుద్ధ పంచమి ఆగస్టు 28 వరకు శ్రావణ మాసం సందర్భంగా యాదవగిరి శూన్య సింహాసనాధీశ్వరులైన జగద్గురు కర్తృ కరిబసవరాజేంద్ర మహాస్వాములవారి జీవిత చరిత్ర పురాణ ప్రవచన, పూజా కార్యక్రమాలు జరుగుతాయని గవిమఠం ఉత్తరాధికారి జగద్గురు డాక్టర్ కరిబసవరాజేంద్ర మహాస్వామి, సహాయ కమీషనర్ కె.రాణి ఆదివారం తెలిపారు. ఉత్తరాధికారి జగద్గురు డాక్టర్ కరిబసవరాజేంద్రస్వామి విలేఖరులతో మాట్లాడుతూ ప్రతిరోజూ ఉదయం 5 గంటల నుండి సుప్రభాతము, యాదవగిరి శూన్య సింహాసనాధీశ్వరులైన జగద్గురు కర్తృ కరిబసవరాజేంద్ర మహాస్వాములవారి జీవ సమాధికు రుద్రాభిషేకం, గురుసతనామావళి, బిల్వార్చన, మహా మంగళహారతి, సాయంత్రం 5.30 గంటల నుండి స్వామివారి జీవిత చరిత్ర పురాణ ప్రవచనము కర్నూలు జిల్లా విరుపాపురం శంకరాచార్య మఠం ప్రవచనకర్త హనుమంతప్ప ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. ప్రతిరోజూ పురాణ ప్రవచనం అనంతరం మహా మంగళహారతి, ప్రసాద వితరణ, చివరి రోజు ఉదయం నుండి మధ్యాన్నం పురాణ ప్రవచనం అనంతరం మధ్యాన్నం అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

చిదంబరేశ్వరస్వామి ఆలయంలో

వైభవంగా విగ్రహ ప్రతిష్టాపనోత్సవం

ప్రతిష్టాపనోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి తదితరులు

ఉరవకొండ, జూలై 27 ప్రభాతవార్త

మండల పరిధిలోని నెరమెట్ల గ్రామంలోని చిదంబరేశ్వరస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం శ్రావణ శుద్ధ తదియ ఆదివారం గోపురం, కలశ, వినాయక, సుంకలమ్మదేవి శిలా విగ్రహాల ప్రతిష్టాపనోత్సవం శాస్త్రోక్తంగా, వైభవంగా జరిగింది. ఈనెల 25వ తేదీ నుండి ప్రారంభమైన విగ్రహ ప్రతిష్టాపనోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం విగ్రహాలు, గోపుర కలశ ప్రతిష్టాపన, జయాది హోమం, మహామంగళ హారతి కార్యక్రమం, మధ్యాన్నం భక్తులకు అన్నదానం జరిగింది. ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి విగ్రహ ప్రతిష్టాపన పూజల్లో పాల్గొనగా స్థానికులు ఆయన్ను ఘనంగా సన్మానించారు. నెరమెట్ల గ్రామం నుండే కాకుండా చుట్టుప్రక్కల గ్రామాల నుండి కూడా భక్తులు పెద్దఎత్తున విగ్రహ ప్రతిష్టాపనోత్సవానికి తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బి.యోగేంద్రరెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

30న అనంతపురంలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయండి

కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

ఉరవకొండ, జూలై 27 ప్రభాతవార్త

ఎస్టీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని పటిష్ట పర్చాలన్న డిమాండ్‌తో ఈనెల 30వ తేదీన జిల్లా కేంద్రం అనంతపురంలోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ముందు జరిగే మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని దళిత గిరిజన హక్కుల సాధన సమతి వ్యవస్థాపక అధ్యక్షులు మీనుగ గోపాల్, ఎస్సీ,ఎస్టీ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి రాకెట్ల అనుమన్న పిలుపునిచ్చారు. పట్టణంలోని స్థానిక ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్ ఆవరణంలో ఆదివారం వారు స్థానిక నాయకులతో కలిసి మహాధర్నా కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత, గిరిజనులపై నిత్యం దాడులు జరుగుతూనే ఉన్నాయని అయినా ఎని న్న ప్రభుత్వాలు వచ్చినా దాడులను కట్టడి చేయలేకపోతున్నాయన్నారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం అమలులో ఉన్నా పాలకులు, పోలీసు యంత్రాంగం చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ దళిత, గిరిజనులకు అన్యాయం చేస్తున్నారన్నారు. దీన్ని నిరసిస్తూ అన్ని దళిత, గిరిజన సంఘాలు ఐక్యంగా మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయన్నారు. మహాధర్నా అనంతరం ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని జిల్లా ఎస్పీకు వినతిపత్రాన్ని అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీజీహెచ్ఎస్ఎస్ నాయకులు లత్తవరం చంద్రశేఖర్, ఎంఆర్‌పీఎస్ నాయకులు కోనాపురం ఎర్రిస్వామి, గౌరమ్మ, చిన్నముష్టూరు రామకృష్ణ, పి.సి.ప్యాపిలి వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

దస్త్రాలు దొరికాయి... దొంగలు మాయం!

- తహశీల్దార్ సంతకం ఫోర్జరీ కేసు నిందితులను అరెస్ట్ చేయని పోలీసులు

- నత్త నడకన సాగుతున్న పోలీసుల దర్యాప్తు - రాజకీయ ఒత్తిళ్లే కారణమా ?

కంబదూరు, జూలై 27, ప్రభాతవార్త

కంబదూరు తహశీల్దార్ సంతకం ఫోర్జరీ కేసు దస్త్రాలు దొరికిన దొంగలు మాయం అన్న చందంగా మారింది. తహశీల్దార్ ఫిర్యాదు మేరకు ఇప్పటికే పోలీసులు కేసు నమోదు చేసినప్పటికీ నిందితులను అరెస్టు చేయడంలో పోలీసుల దర్యాప్తు నత్త నడకన సాగుతుందని పెద్ద ఎత్తున ఆరోపణ వినిపిస్తున్నాయి. పోలీసుల విచారణలో తహశీల్దార్ సంతకాన్ని ఫోర్జరీ చేసిన నిందితుల వివరాలు బహిర్గతమైనప్పటికీ రాజకీయ ఒత్తిళ్ల కారణంగా ఫోర్జరీ ముఠాను అరెస్ట్ చేయడంలో పోలీసులు జంకుతున్నట్లు మండల వ్యాప్తంగా ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇదే విషయమై పోలీసులను వివరణ కోరగా ఇంకా దర్యాప్తు చేపడుతున్నామని కేసులను చేదించేందుకు సమయం పడుతుందని పోలీసులు చెప్పడం గమనార్హం. గ్రామకంఠం రిజిస్ట్రేషన్ విషయంలో తన సంతకం ఫోర్జరీ అయిందని తహశీల్దార్ బాలకిషన్ ఈ నెల

9 న పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఫోర్జరీకి పాల్పడిన సంబంధిత నిందితులను వెంటనే పట్టుకోవాలని మండల మెజిస్ట్రేట్ పోలీసులకు ఫిర్యాదు చేసి 16 రోజులు గడుస్తున్నప్పటికీ ఇంకా అరెస్టు చేయకపోవడంపై ఫోర్జరీ ముఠా వెనుక ఖర్దర్ పాత్ర ఉన్నట్లు చర్చ నడుస్తోంది. అయితే తహశీల్దార్ సంతకం ఫోర్జరీ కేసును పోలీసులు చేదిస్తారా, కొండెక్కిస్తారా అనేది వేచి చూడాల్సి ఉంది.

04ATP27_04ATP27.qxd 27-07-2025 PM 11:15 Page 1

వైభవంగా సత్య సాయి ప్రేమ ప్రవాహ రథోత్సవం

- పుట్టపర్తి పురవీధుల్లో మారుమ్రోగిన సాయి సాయినామం.

పుట్టపర్తి రూరల్ జూలై 27 ప్రభాతవార్త

ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తిలో సత్య సాయి ప్రేమ ప్రవాహర దోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. సత్య సాయి బాబా సత్య జయంతి వేడుకల్లో భాగంగా దేశవ్యా ప్తంగా పయనిస్తున్న సత్యసాయి రథం శనివారం పుట్టపర్తికు చేరుకుంది. ఆదివారం ఉదయం 8 గంటలకు హను మాన్ సర్కిల్లో సత్య సాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో ఈ రథోత్సవాన్ని మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్ ప్రారంభించారు. రథోత్సవం హనుమాన్ సర్కిల్ నుండి గోకులం గణేష్ సర్కిల్ మీదుగా సూపర్ హాస్పిటల్ వరకు నిర్వహించారు. బ్రహ్మోత్సవం ముందు వందలాది మంది పిల్లలు చెక్కభజనలు, కోలాటం, కావడి నృత్యం, పూర్ణ కుంభ కళాశాలతో స్వాగతం పలికారు. మీ రథోత్సవం దేశం లోని అన్ని రాష్ట్రాలు నిర్వహించి సత్యసాయి బాబా శతజయంతి వేడు కలకు పుట్టపర్తి చేరుకుం టుంది. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా సేవా సంస్థల అధ్యక్షుడు సత్యనారాయణ మూర్తి, జిల్లాలోని అన్ని సమితుల సేవాదళ్ సభ్యులు, దేశ విదేశీ భక్తులు బాలవిద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రథోత్సవాన్ని ప్రారంభి . స్తున్న ఆర్జే రత్నాకర్

నృత్యం చేస్తున్న బాలవికాస్ విద్యార్థులు

నృత్యం చేస్తున్న బాలవికాస్ విద్యార్థులు

వైభవంగా రేణుకా యల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన

ః అమ్మవారి దర్శనానికి విశేషంగా తరలివచ్చిన భక్తాదులు - విగ్రహ ప్రతిష్ఠతో పూర్తయిన ఆధ్యాత్మిక పండుగ

రామరాజుపల్లి(యాడికి), జులై 27, ప్రభాతవార్తః యాడికి మండల పరిధిలోని రామరాజుపల్లిలో శ్రావణ శుక్రవారంతో ప్రారంభమైన రేణుకా యల్లమ్మ నూతన ఆలయ ప్రారంభోత్సవేడుకలు ఆదివారం నిర్వహించిన ప్రతిష్ఠాహోమం, విగ్రహ ప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ఠ,పుణ్యాహుతి వంటి విశేష పూజలతో ముగిశాయి. మూడు రోజుల పాటు గ్రామంలో నెలకొన్న భక్తుల సందడితో ఆధ్యాత్మిక పండుగను కళ్లకు కట్టిన ఈ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఆదివారం తెల్లవారుజామున నిర్వహించిన యంత్రప్ర తిష్ఠ, ప్రాణప్రతిష్ఠ వంటి విశేష పూజలు నిర్వహించిన సమయంలో అమ్మ వారి స్థుతితో ఆలయ ప్రాంగణం హోరెత్తింది. అనంతరం అమ్మవారి దర్శనా నికి భక్తులు పోటేత్తారు. ఆధ్యాత్మిక శోభను వెదజల్లుతున్న ఆమ్మ వారిని దర్శించుకున్న భక్తులు తన్మయ త్వానికి గురయ్యారు. అనంతరం మధ్యా హ్నం నిర్వహించిన అన్నదానానికి రామరాజుపల్లి, తూట్రాళ్ల పల్లి, టి.కొత్త పల్లి, రాయల చెరువు, కూర్మాజీపేట తదితర గ్రామాల నుంచి వేలాది మంది భక్తులు హాజరయ్యారు. దాతలు, భక్తు ల సహకారంతో 9 నెలల వ్యవధిలోనే రూ. దాదాపు 40 లక్షలకు పైగా వెచ్చించి శోభాయమానంగా నిర్మిం చిన రేణుక యల్లమ్మ తల్లి ఆలయం తమ గ్రామానికి ప్రత్యేకతను సంతరింప జేసిందని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



-ప్రత్యేకాలంకరణలో రేణుకా యల్లమ్మ

ఏకలవ్య ట్రైబల్ ఫెడరేషన్ సంఘం ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షుడిగా వై వెంకట రామయ్య

అనంతపురం జులై 27 ప్రభాతవార్త

ఏకలవ్య ట్రైబల్ ఫెడరేషన్ సంఘం(ఈ టి ఫ్) ఉమ్మడి అనంత పురం జిల్లా అధ్యక్షులుగా వై వెంకట రామయ్య ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఆదివారం స్థానిక అశోక్ నగర్ నేతాజీ పార్కులో ఆ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు నల్లబోతుల కొండయ్య, రాష్ట్ర నాయకులు సుబ్బరాయుడు, విజయ్, నరసింహులు ముఖ్య అతి థిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏకల వ్య ట్రైబుల్ సంక్షేమం కోసం వై వెంకటరా మయ్య సుదీర్ఘకాల ంగా పోరాడుతూ చిత్తశుద్ధితో తనదైన శైలితో అభివృద్ధి కోసం కృషి చేయ డాన్ని అభినందిస్తూ ప్రస్తుతం అధ్యక్షుడిగా ప్రకటించడం మా కెంతో గర్వకా రణ మన్నారు . అదేవిధంగా నగరంతో పాటు జిల్లాల్లో ఏవైనా సమస్యలు వచ్చి నప్పుడు అందరికీ అందుబాటులో ఉండడం, తనదైన శైలిలో స్పందించి మన్ననలు పొందడం అభినందనీయ మన్నారు. అంతకు ముందు ఏకలవ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు వై వెంకట రామయ్య మాట్లాడుతూ నన్ను ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా ఎంపిక చేయడం రాష్ట్ర నాయకులకు, జిల్లాలోని ఏకలవ్య సంఘం కార్యకర్తలకు అభినం దనలు తెలియజేశాడు అలాగే తనపై నమ్మకం ఉంచి పదవి ఇవ్వడం పట్ల మరింత బాధ్యత పెరిగిందని, తన శక్తి వంచన లేకుండా ఏకలవ్య ట్రైబల్స్ సంక్షేమానికి కృషి చేస్తా నని హామీఇచ్చాడు. అనంతరం పలువురు అభిమానులు, కార్యకర్తలు, నాయకులు, కుల సంఘ పెద్దలు నూతన అధ్యక్షుడిని అభినందించారు ఈ కార్యక్రమంలో కనగానపల్లి మండలం వేపకుంట గ్రామం నుంచి ఏకలవ్య సంఘం నాయ కులు, కంబదూరు మండలం ములకనూరు, నూతిమడుగు, తిప్పే పల్లి కార్యకర్త లు భారీ ఎత్తున పాల్గొనడం జరిగినది

అధ్యక్షుడిగా వై.వెంకట్రామ య్య కు(ఎడమ వైపు) నియామక పత్రం అందజేస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు

హాజరైన ఏకలవ్య గిరిజనులు

దాతల దాతృత్వం అమూల్యం

ః యల్లమ్మ ఆలయ నిర్మాణ దాతలకు గ్రామస్థుల ఘన సత్కారం

యాడికి(తాడిపత్రి), జులై 27, ప్రభాతవార్తః యాడికి మండలంలోని రామరాజుపల్లిలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేణుకా యల్లమ్మ ఆలయ నిర్మాణంలో కొందరు ప్రధాన దాతల దాతృత్వం చాలా మార్గదర్శకమని, వారి సహకారంతో ఆలయ నిర్మాణం మరింత వేగంగా పూర్తి చేయగలిగామని రేణుకా యల్లమ్మ ఆలయ కమిటీసభ్యులు, గ్రామస్థులు తెలిపారు. ఆదివారం అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా అమ్మవారి దర్శనానికి వచ్చిన దాతలను వారు ఘనంగా సత్కరించి వారి సహాయాన్ని ప్రశంసించారు. ఆలయ నిర్మాణానికి 823 చ.గ.స్థలాన్ని విరాళంగా అందించడమే గాక రూ. 5 లక్షలు నగదు సహకారాన్ని కూడా అందించిన దాతలు శిరిగే నారాయణ స్వామి కుమారులను కమిటీ సభ్యులతో పాటు గ్రామస్థులు కొనియాడారు. ఈ సందర్భంగా రామరాజుపల్లి నుంచి వెళ్లి బెంగళూరులో స్థిరపడిన నారాయణస్వామి కుమారులు యస్.ఎన్. రవికుమార్, యస్.ఎన్ సుధాకర్ బాబు, యస్ఎన్ ప్రశాంత్ కుమార్, యస్ఎన్ శ్రీహరిల ప్రోత్సాహాన్ని మరు వలేమని, ఆలయ నిర్మాణ ఆలోచనను ఆచరణలో పెట్టడా నికి వారే స్ఫూర్తి అని గ్రామపెద్దలు పేర్కొన్నారు. అలాగే ఆలయ నిర్మాణం చేపడు తున్న విషయాన్ని స్వయంగా తెలుసుకొన్న దివంగత జడ్పీటీసీ సభ్యులు గుత్తా వెంకట (పులి) నాయుడి కుమారుడు గుత్తా శ్రీనాథ్ రూ.2 లక్షలు విరాళంగా అందించడం కూడా ఆలయ నిర్మాణానికి ఎంతో దోహదపడిందని గ్రామస్థులు తెలిపారు. ఈ సందర్భంగా గుత్తా శ్రీనాథ్ దంపతులను ఆలయ కమిటీ సభ్యులు శాలువా, పూలమాలతో సత్కరించి కృతజ్ఞతలు ప్రకటించారు.

దాతలు శిరిగే నారాయణస్వామి కుమారులకు కమిటీసభ్యుల సత్కారం

దాత గుత్తా పులినాయుడు కుమారుడు శ్రీనాథ్‌కు సన్మానం

నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

అనంతపురం కలెక్టరేట్ జులై 27 ప్రభాతవార్త

మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు.అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు..నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ..నేడు సోమవారం అనంతపురం కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇంచార్జి జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీల ను అందజేయాలన్నారు. అర్జీదారులుగతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్థిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్‌కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్‌ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్స్‌అప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్‌కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్‌గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ

అల్పసంఖ్యాక వర్గాల అభ్యున్నతి కోసం పని చేస్తాను..ఎమ్మెల్యే దగ్గుపాటి

ఉభయసభల మైనార్టీ సంక్షేమ కమిటీ సభ్యుడిగా ఎమ్మెల్యే దగ్గుపాటి

అర్బన్ నియోజకవర్గంలో మైనార్టీలకు సహాయపడే అవకాశం వచ్చింది

అనంతపురం కలెక్టరేట్ జూలై 27 ప్రభాతవార్త ఉభయ సభల సంయుక్త కమిటీల్లో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటికి చోటు దక్కింది. తాజాగా రాష్ట్ర శాసనసభ, శాసన మండలికి, ఉభయసభలకు సంయుక్త కమిటీలను నియమించారు. శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మండలి చైర్మన్ కొయ్యే మోషన్ రాజ్ సంయుక్త కమిటీ లను, మండలి చైర్మన్ శాసన మండలి కమిటీలను నియమించారు. 202526 సంవత్సరానికి సంబంధించిన వ్యవహారాలను ఈ కమిటీలు పర్యవేక్షించనున్నాయి. ఇందులో మైనార్టీ సంక్షేమ కమిటీలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కు చోటు దక్కింది. ఈ సందర్భంగా ఆయనకు పలువురు నాయకుల, శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలిపారు. అల్పసంఖ్యాక వర్గాల అభ్యున్నతి కోసం పని చేసే అవకాశం వచ్చిందని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. ఈ అవకాశం ఇచ్చిన శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మండలి చైర్మన్ కొయ్యే మోషన్ రాజ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. అర్బన్ నియోజకవర్గంలో మైనార్టీలు అత్యధిక సంఖ్యలో ఉన్నారని వీరికి సాయం చేసేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. వీరి కోసం శక్తివంచన లేకుండా వారి కోసం పని చేస్తానని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.



చంద్రబాబుతో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేద్దాం

- బీసీ కులాల ఆత్మీయ సమ్మేళనంలో చంద్రచర్ల హరి పిలుపు

అనంతపురం న్యూటౌన్, జులై 27 ప్రభాతవార్త

రాష్ట్రంలో ఉన్న బీసీ ,దళిత ,నిమ్న కులాల నాయకులంతా ఐకమత్యంతో రాజ్యాధికారం లక్ష్యంగా పనిచేయాలని ఆదివారం అనంతపురంలోని శ్రీ విశ్వకర్మ కళ్యాణ మండపంలో బీసీ కులాల వేదిక ఆధ్వర్యంలో బీసీ కులాల రాష్ట్ర నాయకుల ఐదవ ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీసీ వేదిక నిర్మాత విశ్వబ్రాహ్మణ రాష్ట్ర అధ్యక్షులు పావులూరు హనుమంతరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీనియర్ న్యాయవాది గురు ప్రసాద్, ఇంటూరు బాబ్జి, ప్రజాపతి ,సాంబశివరావు, పంపవది గోవింద్, ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ శ్రీరాములు, బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షులు వాల్మీకి హరి పాల్గొని ముఖ్య నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని పార్టీలు బీసీలను కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయని, ప్రతి పార్టీ ఎన్నికలకు ముందు బీసీ కులాలకు వరాలు ఇవ్వటం ఎన్నికల్లో గెలిచిన తరువాత మరిచిపోవటం పరిపాటి అయ్యిందని అన్నారు. ఇప్పటి నుండి మూస రాజకీయాలకు కాలం చెల్లిం దని, ఓట్లు మావి సీట్లు కూడా మావే అనే నినాదంతో బీసీ కులాల వేదిక పనిచేయాలని పిలుపునిచ్చారు.

డబ్బులు లేవనో, కుల జనాభా లేదనో రాష్ట్ర స్థాయిలో ఉన్న చాలా బీసీ కులాలకు చట్టసభల్లో అవకాశం కల్పించటం లేదని అన్నారు. బీసీలలో ఉన్న అన్ని కులాలలను రాజ్యాధికారంలో భాగస్వావ్యం చెయ్యటమే బీసీ వేదిక లక్ష్యమని అన్నారు. నాయి బ్రాహ్మణ రాష్ట్ర నాయకు లు ఇంటూరి బాబ్జి నంద మాట్లాడుతూ.. బీసీలలో ఇప్పటి వరకు రాజ్యాధికా రంలో భాగస్వామ్యం లేని బీసీ కులాల లో కేవలం 7, 8 కులాలే అసెంబ్లీ, పార్ల మెంట్‌లో ఉన్నాయని ఇప్పటికి 140పైగా కులాలు అసెంబ్లీ గేటు కూడా తాకలేక పోయాయాని, చట్టసభల్లో అడు గుపెడితేనే ఆయా కులాల సమ స్యలు తీరతాయని అన్నారు. బీసీలకు జరుగు తున్న అన్యా యాన్ని ప్రతి బీసీకి తెలియ జేసి హక్కుల కోసం ప్రతి బీసీని చైతన్యం చేస్తామని తెలియజేశారు. ఈ సమావే శంలో రాయలసీమకు చెందిన మేదర రాష్ట్ర నాయకులు నాగరాజు, వాల్మీకి సాంబ, సగర నాయకులు నవీన్, బీసీ ఉద్యోగుల సంఘం రమణ, పిడుగు శ్రీనివాసులు, సుధాకర్ స్టూడెంట్ నాయకులు చంద్రశేఖర్ యాదవ్, ఎంఐ ఎం భాష కులయప్ప, ప్రదీప్, టి.జి .వెంకటేష్, బాల సంతు పుల్లయ్యప్పా, వంశరాజ్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసులు, పట్రాకుల జిల్లా అధ్య క్షులు బసవరాజు మరియు రాష్ట్ర నాయ కులు, జిల్లా నాయకులు మరియు మేధావులు ఈ కార్యక్రమ లో పాల్గొని వారి మద్దతును తెలియజేశారు. బీసీల అభివృద్ధి కోసం మిగతా కులాలు అందరూ సహకరిం చాలని కోరారు.

మాట్లాడుతున్న చంద్రచర్ల హరి

ఎస్సీ వర్గీకరణ ఫలితాలు పల్లెకు చేరాలి

- ఎంఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి బిక్షాలు మాదిగ

అనంతపురం న్యూటౌన్, జులై 27 ప్రభాతవార్త

ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో జరిగిన పోరాటాల ఫలితంగా ఇటీవల సాధించుకున్న ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఫలితాలను పల్లెకు చేరాలని మాదిగ ఉద్యోగుల సమాఖ్య (ఎంఈఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి బిక్షాలు మాదిగ పేర్కొన్నారు. ఎంఈఎఫ్‌ను మండల స్థాయిలో బలోపేతం చేయాలనే లక్ష్యంతో కళ్యాణదుర్గంలోని కెజిబివి హై స్కూల్‌లో ఎంఇఎఫ్ జిల్లా అధ్యక్షులు మన్నెపాకుల రమేష్ అధ్యక్షతన కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గాల సమస్య జరిగింది. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా దేవరపల్లి బిక్షాలు మాదిగ, విశిష్ట అతిథిగా ఎంఈఎప్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిక్షాలు మాదిగ మాట్లాడు తూ.. 30 ఏళ్లపాటు మాదిగలు ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడి విజయం సాధించారన్నారు. ఇందుకు సహకరించిన భారత ప్రదాని నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ధన్యవాదాలు తెలిపారు. ఈ ఎస్సీ వర్గీకరణ ఫలాలను గ్రామీన ప్రాంతాల్లోని మాదిగలు బాగా చదువుకొని, ఉద్యోగాలు సాధించు కోవాలన్నారు. అంతేకాకుండా గ్రామాల్లో ఐక్యంగా ఉంటూ రాజ్యా ధికారిన్ని సాధించుకోవ డానికి కూడా స్థిదమవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వై.గంగాధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ.హనుమంతరావు, ఎమ్మార్పి ఎస్ జిల్లా అధ్యక్షులు హరిగోపాల్, ఎంఈ ఎఫ్ కళ్యా ణదుర్గం నియోజకవర్గం నేతలు టి.లక్ష్మణ్, హెచ్‌బి రవిశంకర్, కెపి నగేష్, ఎంపి ఎరిస్వామి, రంజీవి, ఎం.మహేష్, ఎం. మల్లికార్జున, ఎం.నాగభూషణం, తిప్పేస్వామి, హరికృష్ణ, కిష్ట ప్ప, తరిమెల నాగరాజు, రాయదుర్గం వన్నూరు స్వామి, హెచ్.తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి బిక్షాలు

పాడి రైతులకు సబ్సిడితో గడ్డి విత్తనాలు సరఫరా

- శింగనమల పశువైద్య సహాయ సంచాలకులు డా.పద్మనాభం

శింగనమల, జులై 27 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతులకు 75 శాతం సబ్సిడితో గడ్డి విత్తనాలను సరఫరా చేస్తోందని, కెజి పూర్తి ధర రూ.92 కానీ రాష్ట్ర ప్రభుత్వం 75 శాతం సబ్సిడితో కేవలం రూ.23లకే సరఫరా చేస్తోందని శింగనమల పశువైద్య సహాయ సంచాలకులు డా.పద్మనాభం తెలిపారు. ఆదివారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ ఒక్కొక్క పాడి రైతు 30 కెజిల వరకు సబ్సిడి విత్తనాలు తీసుకోవచ్చని, ఫాడర్ జొన్న, సిఎస్‌హెచ్- 24ఎంఎఫ్ అనే ఈ రకం గడ్డి విత్తనాలు, ప్రాంతీయ పశువైద్య శాల శింగనమలలో ఒక టన్ను, సలకం చెరువులో 3 టన్నులు, తరిమెల పశువైద్యశాలలో ఒక టన్ను, వెస్ట్ నర్సాపురం రైతు సేవా కేంద్రంలో 1.50 టన్ను, గార్లదిన్నె పశువైద్య శాలలో 1.50 టన్ను, ఎరగుంట్ల పశువైద్యశాలలో 2 టన్నులు, బుక్కరాయ సముద్రం ప్రాంతీయ వైద్య శాలలో 1టన్ను, కొర్రపాడు పశువైద్య శాలలో 1.50 టన్ను, నీలం పల్లి రైతు సేవా కేంద్రంలో 0.5 టన్ను, నార్పల పశువైద్య శాలలో 2.50 టన్నులు, బి.పప్పూరు పశువైద్య శాలలో 2 టన్నులు, రూరల్ లైవ్ స్టాక్ యూనిట్ గూగూడులో ఒక టన్ను అందు బాటులో ఉన్నాయని కావున ఆయా మండలాల్లోని పాడి రైతులు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పాడి రైతులకు కావాల్సిన మేతను సంవృద్ధి చేసుకోవాల్సిందిగా కోరారు.

డాక్టర్ పద్మనాభం

బండమీదపల్లిలో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ

- హాజరైన వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి తరిమెల వంశీగోకుల్‌రెడ్డి

శింగనమల, జులై 27 ప్రభాతవార్త

మండల పరిధిలోని బండమీదపల్లి గ్రామంలో ఆదివారం బాబుషూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం వైఎస్ఆర్‌సిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి తరిమెల వంశీ గోకుల్‌రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ పూల ప్రసాద్‌లు హాజర య్యారు. ఈ సందర్భంగా వారు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి గ్రామస్తుల సెల్‌ఫోన్‌లో టిడిపి ఎన్నికల మేనిఫెస్టోను స్కాన్ చేసి కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసు ఉతన్న విధానాన్ని తెలియజేశారు. అనంతరం వారు పెరవలి, చక్రాయుపేట, శివపురం గ్రామా లలో బాబుషూ రిటీ, మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ నియోజకవర్గ సమన్వయ కర్త ఎం.వీరాం జినేయులు, వైఎస్ ఆర్‌సిపి నాయకులు పరందామరెడ్డి, వెంకట నారాయణ, నారాయణస్వామి, గోపి యాదవ్, నారాయణరెడ్డి, బంగారు అలీ, నరసయ్య, శివపురం వెంకట రమణ, రమణరెడ్డి, పెద్ద వెంకటప్ప, నాగేందరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపి మేనిఫెస్టో క్యూఆర్ కోడ్ చేస్తున్న వైసిపి నేతలు

ఇంటిగౌని వారి వివాహానికి హాజరైన టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి

కూడేరు, జులై 27 ప్రభాతవార్త

మండల పరిధిలోని ముద్దలాపురం గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఈడిగ ఇంటి గౌని వెంకటరమణ, నాగేంద్రమ్మల కుమార్తె శిరీష వివాహము స్థానిక మండల కేంద్రంలోని భగవతి కళ్యాణ మండపంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, మండల కన్వీనర్ చోళసముద్రం మురళి, చోళసముద్రం సర్పంచ్ భర్త వడ్డే రాజు, అరవకూరు పుట్టా నరేష్, కూడేరు కేజీబీవీ పాఠశాల చైర్మన్ పరంధామ తదితరులు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న తెదేపా నాయకులు

లిటిల్ ఫ్లవర్ విద్యార్థుల అపూర్వ కలయిక

అనంతపురం కల్చరల్, జూలై 27 ప్రభాతవార్త

ఎక్కడో పుట్టి.. ఎక్కడో పెరిగి.. ఇక్కడే కలిశాము.. చదువులమ్మ చెట్టు నీడలో అంటూ అనంతపురంలోని లిటిల్ ఫ్లవర్ ఇంగ్లిష్ మీడియం హైస్కూ ల్‌కు చెందిన 1996-1997 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. దేశ విదేశాల్లో స్థిరపడిన వారితోపాటు వివిధ జిల్లాలో ఉన్న కొందరు విద్యార్థులు ఒక చోట చేరుకుని ఆప్యాయంగా పలకరిం చుకున్నారు. ఒకరినొకరు ఆలిం గనం, కరచాలనం చేసుకుంటూ నిక్‌నేమ్‌లతో పిలు చుకున్నారు. పాఠశాల రోజుల్లోని తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ గడిపారు. 28 ఏళ్ల తర్వాత ఒకరినొకరు చూసుకుని తన్మయత్వంతో మునిగి పోయారు. ఒకరినొకరు యోగక్షేమాలు తెలుసుకున్నారు. కాగా త్వరలోనే 1996 -1997 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులంతా కలిసి తమకు పాఠాలు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించి వారి ఆశీస్సులు తీసుకోవాలని నిర్ణయించారు.

పూర్వ విద్యార్థుల కలయిక దృశ్యం

విద్యార్థుల సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, జులై 27 ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఈనెల 5వ తేదిన సువరిపాలన తొలి అడుగు ఇంటింటికీ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ జూనియర్ కళాశాల వద్ద హాస్టల్ విద్యార్థులు తమ వసతి గృహం చుట్టూ ముళ్ల పొదలతో నిండి ఉన్నందున వాటిని తొలగించి శుభ్రం చేయాలని ఆమె దృష్టికి తీసుకొ చ్చారు. ఆదివారం ఎమ్మెల్యే సొంత నిధులతో వసతి గృహంలోని ముళ్ల పొదలను జెసిబితో తొలగింపజేశారు. చెత్తా చెదారం, పరిసరాలను శుభ్రం చేయించారు.

జెసిబితో కంప చెట్లను తొలగిస్తున్న దృశ్యం

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఘనంగా ఉయ్ లవ్ రీడింగ్ కార్యక్రమం

అనంతపురం న్యూటౌన్, జులై 27 ప్రభాతవార్త

జాయింట్ కలెక్టర్ జిల్లా గ్రంథాలయ సంస్థ పర్సనల్ ఇంచార్జ్ శివ నారాయణ శర్మ, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.రమల అధ్వర్యంలో జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఆదివారం ఉదయం 10 గంటలకు " ఉయ్ లవ్ రీడింగ్ " అనే కార్యక్రమం, మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వర్ధంతి నిర్వహించారు. జరిగినది. ఇందులో భాగంగా అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా, తెలుగు సాహిత్య కవి అంకే రామలింగయ్య, రిటైర్డ్ ఎక్సయిస్ డీస్పీ పి.హరి పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు అబ్దుల్ కలాం గురించి వివరించడం